RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 | సంచిక : 173 | Vol : 18 | Issue : 173

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శనివారం 5 సెప్టెంబర్ 2026
Warangal, Saturday 5 September 2026

పేజీలు : 08 | వెల రూ : 4-00
Pages : 08 | Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్ ◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం ◆ జనగామ ◆ మహబూబాబాద్ ◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com



# ఎల్‌నినో వైరుధ్యం...

- దేశానికి వేరు.. తెలంగాణకు వేరు
- 75 ఏండ్లలో 17 సార్లు ఎల్‌నినో...
- 5 సార్లు మాత్రమే తెలంగాణలో కరువు
- ఎల్‌నినోలోనూ కొన్నిసార్లు సాధారణ వర్షాలు

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్** : ఎల్‌నినో వచ్చినంత మాత్రాన ప్రతిసారీ కరువు రావలసిన అవసరం లేదని, గత 75 ఏళ్ల వాతావరణ చరిత్రను పరిశీలిస్తే కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. ముఖ్యంగా గత చరిత్రను పరిశీలిస్తే కొన్ని ఆసక్తికర మైన విషయాలు స్పష్టమవుతున్నాయి.

భారతదేశంలో 1951 నుంచి 2025 వరకు గడిచిన ఏడేళ్లన్నర శతాబ్దకాలంలో మొత్తం 17 సార్లు ఎల్‌నినో పరిస్థితులు తలెత్తాయి. విశేషమేమిటంటే.. ఈ 17 సందర్భాలలో కేవలం 8 సార్లు మాత్రమే దేశవ్యాప్తంగా వర్షాభావం ఏర్పడి తీవ్ర కరువుకు దారితీసింది. అంటే సగానికి పైగా ఎల్‌నినో సంవత్సరాల్లో వర్షపాతం దెబ్బతినలేదు. ఇక తెలంగాణ ప్రాంతం విషయానికి వస్తే, ఆ 17 ఎల్‌నినో ఏళ్లలో కేవలం 5 సార్లు మాత్రమే తీవ్రమైన కరువు పరిస్థితులను ఎదుర్కొంది.


తొలిసారిగా 1951లో ఎల్‌నినో వచ్చినప్పుడు జూన్ నుంచి సెప్టెం బరు మధ్య దేశంలో వర్షపాతం 13.2 శాతం తగ్గగా, ఒక్క సెప్టెంబరు నెలలోనే ఏకంగా 26.6 శాతం (మిగతా 2లో)

# రిలాక్స్!

- ఊపిరిపీల్చుకుంటున్న ఓరుగల్లు కాంగ్రెస్...?
- సీక్రెట్‌గా ఎమ్మెల్యేలు, నేతల సంబరాలు...!?
- సురేఖ బర్తరఫ్‌తో వర్గపోరుకు ఇక ముగింపు
- స్థానిక నేతల సుదీర్ఘ పోరాటం ఫలించిందనే చర్చ...

**పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో :**
ఓరుగల్లు కాంగ్రెస్‌లో ఒక్కసారిగా ప్రశాంత వాతావరణం నెలకొంది. కొన్నేండ్లుగా నిత్యం వివాదాలతో సాగే వరంగల్‌లో కొండా సురేఖ బర్తరఫ్‌తో అంతా ఊపిరిపీల్చుకోవడంతో పాటు నేతలంతా లోలోపల ఆనంద పడుతున్నారు. తెలంగాణలో సంచలనం సృష్టించిన కొండా సురేఖ బర్తరఫ్ విషయం ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల సంబరానికి కారణం అయ్యింది. సెప్టెంబర్ 3, 2026న సీఎం రేవంత్ రెడ్డి సిఫార్సు మేరకు గవర్నర్ ఆమోదంతో అటవీ, దేవాదాయ శాఖల మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించిన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ సుదీర్ఘ పోరాటం ఫలించిందని అంటున్నారు.

(మిగతా 2లో...)




# సర్పంచ్ ఆగడాలు!

- పేట్రేగుతున్న ప్రథమ పౌరుడు...!
- హైవే భూములే టార్గెట్‌గా దందా!
- సెటిల్మెంట్లకు అడ్డాగా ఆ గ్రామ పంచాయతీ....
- కార్యదర్శి పనుల్లోనూ జోక్యం..?
- గ్రామస్తులకు, బాధితులకు రౌడీలా బెదిరింపులు
- వితంతు మహిళ భూమిపై కన్ను..

గాంధీయవాదం చూపించి.. గాడ్సే నైజంతో దోపిడీ చేస్తూ ప్రజాసేవ పేరుతో ప్రచారాలు చేసుకోవడం, చీకట్లో పంచాయతీ వేదికగా వివాదాస్పద భూములపై సెటిల్మెంట్ల దందా నడపడం ఆ గ్రామ పంచాయతీ మొదటి పౌరుడికి నిత్యకృత్యంగా మారింది. మహాత్మా గాంధీ బోధించిన సూత్రాలను వల్లెవేస్తూ, వెనుక గాడ్సే మనస్తత్వంతో ప్రజల జేబులకు తూట్లు పొడుస్తున్న సదరు గ్రామ స్థాయి ప్రజాప్రతినిధి తీరుపై స్థానికంగా తీవ్ర ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనుకుంటున్నాడో ఏమో ఆ సర్పంచ్!


పీపుల్స్‌డైరీ-నిఘా టీం...

వివరాలు : 2వ పేజీలో...



# సోనియా గాంధీ ఆత్మకథకు లైన్ క్లియర్

- పబ్లిషింగ్ సస్పెన్స్ కు తెర
- మార్కెట్ లో విడుదల తేదీ ఇదే



**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ జీవిత చరిత్ర ప్రచురణకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ప్రముఖ అంతర్జాతీయ ప్రచురణ సంస్థ హార్పర్‌కాలిన్స్ ఇండియా ఈ పుస్తకాన్ని మార్కెట్లోకి తీసుకురానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. గతంలో ఈ పుస్తకాన్ని ప్రచురించడానికి ముందుకొచ్చి ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల వెనక్కి తగ్గిన పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా నిర్ణయంపై దేశవ్యాప్తంగా తీవ్ర వివాదం రేగుతున్న వేళ.. హార్పర్‌కాలిన్స్ ఈ బుక్ ను పబ్లిష్ చేయడానికి ముందుకురావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సోనియా గాంధీ జీవిత చరిత్ర బుక్ బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్.... ఈ ఆత్మకథను ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది నవంబర్ (మిగతా 2లో...)



# చట్టాలు కాగితాలకే పరిమితమా..?

- 1/70 యాక్ట్‌ను ధిక్కరిస్తూ నిర్మాణాలు..
- అధికారుల కళ్లముందే భవనాలు!
- మణుగూరు శ్రీశ్రీ నగర్‌లో కళ్లెదుటే కట్టడం
- అనుమతులు లేకుండా రెండు అంతస్థుల నిర్మాణం?
- నిబంధనలు స్పష్టంగా ఉన్నా.. నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి?
- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

2వ పేజీలో..

# జేఎన్టీయూలో రణరంగం..



- విద్యార్థుల మధ్య పరస్పర ఘర్షణ..
- కర్రలతో దాడులు... అర్ధరాత్రి వేళ ఉద్రిక్తత

# చలనంలేని అధికారులు

- ఓవర్‌టన్నేజ్‌పై వరుస కథనాలు..
- వార్తలు వస్తున్నా.. తనిఖీలు, చర్యలు ఎక్కడ?
- అధికారుల లోపమా... లేక తనిఖీల లోపమా
- పనిచేయాల్సిన వ్యవస్థ ఇలా నిద్రావస్థలో ఉంటే ఎలా...

మణుగూరు సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) : ఓవర్‌టన్నేజ్‌తో వాహనాల రాకపోకలపై వరుసగా వార్తలు ప్రచురితమవుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి మాత్రం స్పష్టమైన స్పందన కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పరిమితికి మించి సరుకు రవాణా చేస్తే రహదారి భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు వాహనాలపై అదనపు భారం పడే అవకాశం ఉంది. ఇలాంటి ఉల్లంఘనలపై రవాణా శాఖ తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే వ్యవస్థ ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఎంతవరకు (మిగతా 2లో...)



# సర్పంచ్ ఆగడాలు...!

- పేట్రేగుతున్న ప్రథమ పౌరుడు...!
- హైవే భూములే టార్గెట్‌గా సర్పంచ్ దందా..!
- సెటిల్మెంట్లకు అడ్డాగా ఆ గ్రామ పంచాయతీ....
- కార్యదర్శి పనుల్లోనూ జోక్యం..?
- గ్రామస్తులకు, బాధితులకు రౌడీలా బెదిరింపులు
- వితంతు మహిళ భూమిపై కన్ను..

**పీపుల్స్‌డైరీ–నిఘా టీం...**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ఓ గ్రామ పంచాయతీ వివాదాలకు కేంద్రంగా మారింది. హైవేకు ఆనుకుని ఉన్న గ్రామం కావడంతో భూముల విలువ కోట్లకు చేరింది. ఈ క్రమంలో ఆ గ్రామ పంచాయతీలో భూ వివాదాల పరిష్కారం పేరుతో సర్పంచ్ సెటిల్మెంట్ దందా జోరుగా సాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

స్థాయిని బట్టి రేట్లు కుదిర్చి బాధితుల జేబులకు తూట్లు పొడుస్తూ గ్రామంలో ఎక్కడ భూ సమస్య వచ్చినా, పరిష్కారం కోసం కాదు.. తన ఆదాయం పెంచుకోవడానికి ఆ ప్రజాప్రతినిధి ఆరాటపడుతున్నాడు.

ఒక భూ సమస్యను పరిష్కరించడానికి ఆ గ్రామ పంచాయతీ లో ఒక ఒంటరి

> గ్రామ పంచాయతీకి ప్రథమ పౌరుడిగా ఉండాల్సిన వ్యక్తే ప్రతి చిన్న సమస్యలోనూ తలదూరుస్తున్నారని స్థాని కులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పరిధిలోని పనుల్లో కూడా జోక్యం చేసుకుంటూ, ఆర్థిక లావాదేవీలు జరిపితేనే పనులు చేస్తామనే ధోరణిలో వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.



మహిళ దగ్గర ఆ గ్రామ మొదటి పౌరుడు యాభై వేలు నొక్కేస్తే, ఆ గ్రామ స్థాయి అధికారి తన సమస్య తీరుస్తానని పది వేలు తీసుకున్నాడని బాధితురాలు ఆరోపిస్తోంది. ఇక ఇరవై గుంటల భూమి విషయంలో ఇంటి పర్మిషన్ కి గాను.... రెండు గుంటల భూమిని ఎనిమిది లక్షలకు తను కొనుగోలు చేసిన విధంగా బినామీ పేర్లతో కాగితాన్ని రాసుకొని ఆ బినామీ పేర్లతో ఉన్నభూమి తనదే అని చెప్పుకుంటూ ఆ రెండు గుంటల భూమిని తక్కువ ధరకే అమ్ముతాను అని ఐదు లక్షలకు బేరం పెట్టగా మార్కెట్ అంతగా ఊపులో లేకపోవడం వలన మూడున్నర లక్షల కైన అమ్మేస్తానని అది కుదరక పోతే బినామీలకే ఆ ధరకే తీసుకొని మీరు మార్కెట్లో ఎంతైకైన అమ్ముకోమంటూ అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా దానాలు చేస్తున్నాడని ఆ గ్రామంలో గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి.

న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్న ఈ గ్రామ స్థాయి మొదటి ప్రజాప్రతినిధి "దేకో మై రౌడీయిజం" అంటూ పంచాయతీలు చేస్తూ ఆడవారు ఉన్నారు అని కూడా చూడకుండా ఒక సెటిల్ మెంట్ల లో మా ఊరికే వచ్చి మమ్ములను బెదిరిస్తార అంటూ బట్టలు (గు.....లు) ఊడదీసి కొడతాను అంటూ గ్రామస్తులను, బాధితులను బెదిరిస్తూ రౌడీల వలె సెటిల్మెంట్ల కు తెరలేపుతూ అధికారులు లేదా పోలీసులు జోక్యం చేసుకోకుండా ఈ గ్రామం అంతా మా చలవే అంటూ చెప్పుకొనే కొందరు గ్రామ రాజకీయ పె(గ)ద్దలు అతగాడికి వెన్నుదన్నుగా నిలుస్తూ కొమ్ము కాస్తున్నారని గ్రామ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన తర తరాలు గా వస్తున్న ఒక ఒంటరి మహిళకు ఉన్న ఎనిమిది గుంటల భూమిపై కొందరీ కన్నుపడింది. ఆ భూమిని కాజేయడానికి పథకం పన్ని వేధింపులకు గురిచేస్తుండడంతో, ఆ బాధితురాలు పోలీసు స్టేషన్, కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఫిర్యాదు లు సైతం చేసుకుంటూ తనకు న్యాయం చేయాలని కన్నీరుమున్నీరవుతోంది. ఇలా వరుసగా ఆ గ్రామ స్థాయి మొదటి పౌరుడు చేస్తున్న భూ సెటిల్ మెంట్ల బాగోతాలు పీపుల్స్ డైరీ దినపత్రిక నిఘా టీం ను ఆశ్రయించగా నిఘా టీం పూర్తి ఆధారాలు సేకరించింది.

> ఇన్ని ఆరోపణలు వస్తున్నా సంబంధిత మండల, జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**అసలు ఎవరా మహిళా? ఏమిటి ఆ కథ?**
పూర్తి ఆధారాలతో 'పీపుల్స్‌డైరీ'లో కథనం వచ్చే సంచికలో....

# చట్టాలు కాగితాలకే పరిమితమా?

- 1/70 యాక్ట్‌ను ధిక్కరిస్తూ నిర్మాణాలు..
- అధికారుల కళ్లముందే భవనాలు!
- మణుగూరు శ్రీశ్రీ నగర్‌లో కళ్లెదుటే కట్టడం
- అనుమతులు లేకుండా రెండు అంతస్థుల నిర్మాణం?
- నిబంధనలు స్పష్టంగా ఉన్నా.. నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి?
- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?



**మణుగూరు సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మణుగూరు పట్టణంలో భవన నిర్మాణాలపై మరోసారి తీవ్రస్థాయిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. శ్రీ శ్రీ నగర్ ఏరియాలో రెండు అంతస్థుల భవన నిర్మాణం కొనసాగుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా మణుగూరు ప్రాంతం 1/70 నిబంధనల పరిధిలో ఉందని, భవన నిర్మాణ అనుమతుల విషయంలో పరిమితులు ఉన్నాయని అధికారిక రికార్డుల్లో పేర్కొన్న నేపథ్యంలో.. ఇలాంటి నిర్మాణాలు అధికారుల దృష్టికి రాకుండానే కొనసాగుతున్నాయా? లేక తెలిసినా చర్యలు తీసుకోవడం లేదా? అన్న ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**అనుమతులు లేకుంటే నిర్మాణం ఎలా సాగుతోంది?**

శ్రీ శ్రీ నగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనానికి మున్సిపల్ భవన నిర్మాణ అనుమతి ఉందా? లేదా? అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అనుమతి లేదని అధికారికంగా నిర్ధారణ అయితే.. నిర్మాణ పనులు ఇంతవరకు ఎలా కొనసాగాయన్నదే ప్రధాన ప్రశ్నగా మారుతోంది. భవనం నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? తనిఖీలు నిర్వహించి ఉంటే నిర్మాణానికి సంబంధించిన అనుమతులను పరిశీలించారా?

**అనుమతులు లేకుంటే పనులను ఎందుకు నిలిపివేయలేదు?**

అధికారుల కళ్లముందే నిర్మాణం జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణల్లో వాస్తవమెంత? 1/70 నిబంధనలు ఉన్నా.. భవనాలు ఎలా? మణుగూరు ప్రాంతంలో 1/70 చట్టానికి సంబంధించిన నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో భూమి హక్కులు, బదలాయింపులు, నిర్మాణాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలను సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఒకవైపు అనుమతుల విషయంలో కఠిన నిబంధనలు ఉన్నాయని అధికారులు చెబుతుంటే.. మరోవైపు రెండు అంతస్థుల భవనం నిర్మాణం జరుగుతుండటం ఎలా సాధ్యం? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

**నిర్మాణం పూర్తయ్యాక చర్యలా..?**

భవన నిర్మాణం పూర్తయిన తర్వాత నోటీసులు ఇవ్వడం, చర్యలు తీసుకోవడం కంటే.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లయితే నిర్మాణ దశలోనే అధికారులు స్పందించాలి అని స్థానికులు కోరుతున్నారు. శ్రీ శ్రీ నగర్‌లోని ఈ నిర్మాణంపై సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి భూమి స్వభావం, 1/70 వర్తింపు, భవన నిర్మాణ అనుమతులు, నిర్మాణ ప్లాన్, ఇతర నిబంధనలు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. 1/70 నిబంధనలు అమల్లో ఉన్న ప్రాంతంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయా? జరిగితే వాటిని ఎవరు అనుమతిస్తున్నారు? అధికారుల పర్యవేక్షణ ఎందుకు కొరవడింది? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. "చట్టాలు కాగితాలకే పరిమితమా..? అధికారుల కళ్లముందే నిర్మాణాలు సాగుతుంటే చర్యలు ఎప్పుడు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# రిలాక్స్!

(మొదటి పేజీ తరువాయి)

ఈ బర్తరఫ్ కేవలం ఒక వ్యక్తిపై చర్య కాదు.. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలంగా సాగిన పోరాటానికి ముగింపు అని అంటున్నారు. కొండా సురేఖ 2023 ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి గెలిచి మంత్రి అయిన తర్వాతే ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు తీవ్రమయ్యాయి. జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలతో ఎవరితో కొండా సురేఖకు పడకపోవటం అందుకు కారణం. వారి తీరుతో విసుగు చెందిన నాయకులు సురేఖ, ఆమె భర్త కొండా మురళిపై పలుమార్లు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు చేశారు.

ప్రధానంగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు సురేఖ దంపతులు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జోక్యం చేసుకుంటున్నారని, స్థానిక నేతలను పక్కనపెట్టి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. 2025 జూన్‌లోనే ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసి సురేఖ, మురళిపై ఫిర్యాదు చేశారు. కొండా దంపతులు కావాలా.. మేము కావాలా.. తేల్చుకోండి అంటూ హెచ్చరించారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కూడా రెండు వర్గాలుగా విడిపోయి జరగడం, ఫ్లెక్సీలపై వాగ్వాదాలు, భద్రకాళి ఆలయ ధర్మకర్తల నియామకాలపై వివాదాలు వంటి సంఘటనలు పార్టీలో ఉద్రిక్తతలు పెంచాయి. సురేఖ తన నియోజకవర్గం కాకుండా ఇతర ఎమ్మెల్యేల ప్రాంతాల్లో జోక్యం చేసుకోవడం, సీనియర్ నేతలను "చిల్లర గాళ్లు" అని అవమానించడం వంటి వ్యాఖ్యలు మరింత ఆగ్రహం రేకెత్తించాయి.

అధిష్టానం నిర్ణయంతో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు ఇది కేవలం ఒక వ్యక్తి బర్తరఫ్ కాదు.... పార్టీలో క్రమశిక్షణ చర్య, జిల్లా పార్టీని ఏకతాటిపై నడిపించే ప్రయత్నం అని చెప్తున్నారు. సురేఖ వర్గం "బీసీ మహిళా నేతపై కుట్ర" అంటున్నా, జిల్లా నేతలు అహంకారం, ఏకపక్ష తీరు, నోటికి వచ్చినట్టు మాట్లాడటం, పార్టీ నాయకత్వాన్ని సవాలు చేసినందుకే ఇది ఫలితం అంటున్నారు. మొత్తంగా కొండా సురేఖ బర్తరఫ్.. ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ నేతల సుదీర్ఘ పోరాట విజయంగా వారు సంబరాలు జరుపుకుంటున్నారు.

# జేఎన్టీయూలో రణరంగం..

- విద్యార్థుల మధ్య పరస్పర ఘర్షణ..
- కర్రలతో దాడులు... అర్ధరాత్రి వేళ ఉద్రిక్తత

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల మధ్య వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. గురువారం రాత్రి తీజ్ వేడుకల్లో ఓ విద్యార్థిపై దాడిచేయడంతో ఘర్షణగా మారింది. అనంతరం గౌతమి, మంజీరా హాస్టళ్లలోని విద్యార్థులు కర్రలతో పరస్పరం దాడిచేసుకున్నారు. దీంతో జేఎన్టీయూ రణరంగాన్ని తలపించింది. ఈ ఘటనతో మిగతా విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. హాస్టల్ సిబ్బంది ప్రిన్సిపాల్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడకు చేరుకుని విద్యార్థులను నిలువరించారు. విషయం తెలుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు.. హుటాహుటిన అక్కడకు చేరుకుని పరిస్థితి అదుపు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

హాస్టల్‌లో తీజ్ కార్యక్రమం సందర్భంగా రెండు వర్గాల మధ్య వివాదం మొదలైంది. దీంతో మాటా మాటా పెరిగి.. ఘర్షణగా మారింది. ఈ ఘటనపై వర్సిటీ యాజమాన్యం విచారణకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ అధికారులను విద్యార్థులు కోరుతున్నారు.

# ఎల్‌నినో.. వైరుధ్యం


(మొదటి పేజీ తరువాయి)

లోటు నమోదైంది. సరిగ్గా 2004లో కూడా సెప్టెంబరు నెలలో అదే స్థాయిలో వర్షపాతం పడిపోయింది. దేశంలో అత్యంత దారుణమైన ఎల్‌నినో కరువు 1972లో సంభవించింది; ఆ నాలుగు నెలల కాలంలో ఏకంగా 22.3 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయితే ఎల్‌నినో వచ్చినా వానలు సమృద్ధిగా కురిసిన సందర్భాలూ ఉన్నాయి. ఉదాహరణకు 1953, 1994లలో ఎల్‌నినో ఉన్నప్పటికీ, సాధారణం కంటే వరసగా 10.7 శాతం, 13.9 శాతం అధికంగా వర్షాలు పడటం గమనార్హం.

**దేశానికి ఒకలా.. తెలంగాణకు మరోలా!**

ఎల్‌నినో ప్రభావాన్ని పరిశీలిస్తే దేశసగటు వర్షపాతానికి, తెలంగాణ ప్రాంత వర్షపాతానికి అస్సలు పొంతన ఉండటం లేదు. 1965లో: దేశమంతటా 18.6 శాతం వర్షపాతం లోటు ఏర్పడి అల్లాడిపోతే, తెలంగాణలో మాత్రం సాధారణం కంటే 1.3 శాతం ఎక్కువ వర్షాలు కురిశాయి. 1994లో: దీనికి పూర్తిగా భిన్నంగా దేశమంతటా భాగా వర్షాలు కురిస్తే, తెలంగాణ ప్రాంతం మాత్రం 16.3 శాతం లోటు వర్షపాతాన్ని మూటగట్టుకుంది. 2004లో: దేశవ్యాప్తంగా 9.6 శాతం మాత్రమే లోటు ఉండగా, తెలంగాణలో మాత్రం ఏకంగా 35.7 శాతం వర్షపాతం పడిపోయి భయానక దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. దీన్ని బట్టి ఎల్‌నినో అనేది దేశవ్యాప్తంగా ఒకే రకమైన ప్రభావాన్ని చూపదని, తెలంగాణ ప్రాంతానికి వచ్చేసరికి వాతావరణ సరళి భిన్నంగా ఉంటోందని స్పష్టమవుతోంది.

# చలనం లేని అధికారులు...





(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇప్పటికే ఓవర్‌టన్నేజ్‌పై పీపుల్స్‌డైరీ పత్రికలో కథనాలు వచ్చాయి. సంబంధిత అధికారుల దృష్టికి అంశం వెళ్లింది. అయినా ఇప్పటివరకు స్పష్టమైన తనిఖీలు జరిగాయా? ఎన్ని వాహనాలను తనిఖీ చేశారు? ఎన్ని వాహనాలపై కేసులు నమోదు చేశారు? ఎంత జరిమానా విధించారు? అన్న ప్రశ్నలకు సమాధానం కావాల్సి ఉంది. ఒకవైపు రవాణా నిబంధనల ఉల్లంఘనలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు జరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతుండగా.. మరోవైపు స్థానికంగా ఓవర్‌టన్నేజ్‌పై వస్తున్న ఫిర్యాదులు, వార్తలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

అధికారుల నిర్లక్ష్యమా? లేక తనిఖీల లోపమా? వాహనాల అసలు అనుమతించబడిన బరువు ఎంత? వాస్తవంగా ఎంత టన్నుల సరుకు తరలిస్తున్నారు? వెయ్‌బ్రిడ్జి రికార్డుల్లో ఎంత బరువు నమోదవుతోంది? ఇన్వాయిస్‌లో ఎంత బరువు చూపిస్తున్నారు? వాహనం రోడ్డుపైకి వచ్చినప్పుడు అధికారులు తనిఖీ చేస్తున్నారా? ఈ అంశాలపై సంబంధిత అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**వార్తలు వచ్చినా చర్యలు లేకపోతే.. వార్తల ప్రయోజనం ఏమిటి?**

ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులు స్పందించి, వాస్తవాలను బయటపెట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఓవర్‌టన్నేజ్ నిజమేనా? కాదా? అన్నది తేల్చేందుకు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, బరువు కొలతలు, పర్మిట్ వివరాలు, వెయ్‌బ్రిడ్జి రికార్డులను పరిశీలించాలని డిమాండ్ వినిపిస్తోంది. ఇకనైనా అధికారులు స్పందిస్తారా? ఓవర్‌టన్నేజ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక పత్రికల్లో కథనాలు రావడం.. అధికారులు మౌనం వహించడం ఇలాగే కొనసాగుతుందా? ప్రజల్లో ప్రస్తుతం ఇదే చర్చ సాగుతోంది.

# సోనియా గాంధీ ఆత్మకథకు లైన్ క్లియర్

(మొదటి పేజీ తరువాయి)

10వ తేదీన విడుదల చేయనున్నట్లు కూడా హార్పర్ కాలిన్స్ వెల్లడించింది. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత ఇటలీలో గడిచిన సోనియా గాంధీ బాల్య విశేషాల నుంచి భారత్ కు ఆమె ప్రయాణం, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీతో వివాహం, దశాబ్దాల పాటు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన అంశాల వరకు ఈ బుక్ లో ఉండబోతోన్నాయి.

ఈ బుక్ ను ప్రచురించే అవకాశం తమకు దక్కడం పట్ల హార్పర్ కాలిన్స్ సంస్థ హర్షం వ్యక్తం చేసింది. సమకాలీన రాజకీయాంశాలపై అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీవిత చరిత్రలలో ఒకటిగా అభివర్ణించింది. దేశ అంతర్గత రాజకీయ ప్రస్థానాన్ని, అందులోని కీలక పరిణామాలను అత్యంత సమీపం నుంచి పరిశీలించిన ఓ అరుదైన నిశిత వీక్షణను ఈ పుస్తకం పాఠకులకు అందిస్తుందని ప్రచురణకర్తలు పేర్కొన్నారు.

సోనియా గాంధీ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక నిర్ణయాలు, సంక్షోభాల వెనుక ఉన్న వాస్తవాలు, ఎవరికీ తెలియని రహస్యాలు ఈ ఆత్మకథ ద్వారా వెల్లడి కానున్నాయి. ఈ పుస్తక ప్రచురణ బాధ్యతల నుంచి పెంగ్విన్ సంస్థ అనూహ్యంగా వైదొలగడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే విమర్శలు కూడా వినిపించాయి.





శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో ఆకట్టుకున్న చిన్నారి శ్రీకృష్ణుని విషాధారణ



కరీమాబాద్ న్యూ కౌటిల్యాస్ సెయింట్ అమోస్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు

# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై మాజీ ఎమ్మెల్యే గండ్ర ధ్వజం

### హామీలు కొండంతా.... అమలు శూన్యం...

**భూపాలపల్లి సెప్టెంబర్ 4 పీపుల్స్ డైరీ..** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి విమర్శించారు. 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో మహిళలకు రూ. 2500, కేసిఆర్ కిట్,కళ్యాణలక్ష్మి షా-దీముభారక్ (తులం బంగారం),విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వని ప్రభుత్వానికి నిరసనగా వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సు మరియు వంట వార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



### మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...

కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలు, వృద్ధులు, రైతులు, యు-వత, వికలాంగులు సహా అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే 1000 రోజులు గడిచినా ఆ హామీలు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం, వృద్ధులకు రూ. 4 వేల పెన్షన్, వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్, రైతులకు రూ. 15 వేల రైతు భరోసా వంటి హామీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక వాగ్దానాలను అమలు చేయాలని మాత్రమే ప్రతిపక్షంగా తాము ప్రశ్నిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనకు నిరసనగా వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు మాత్రం శూన్యం అనే ప్రజల ఆవేదనను ఫ్లెక్సీల రూపంలో ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా పెడితే, ఫ్లెక్సీలు తొలగిస్తున్నారు. ఫ్లెక్సీలను తొలగించడం ద్వారా ప్రజల ఆలోచనలను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతును, ప్రజల ఆవేదనను అణచివేయడం సరికాదన్నారు. పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనై అతిగా వ్యవహరించవద్దని హెచ్చరించారు. తప్పుడు కేసులతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను భయపెట్టడం సాధ్యం కాదని, భారత రాజ్యాంగం మరియు న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మీడియా ప్రతినిధులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాపై జరిగిన దాడి ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తాము పోలీసు అధికారులను కోరామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుతం మళ్లీ విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన పరిస్థితి అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ ఆరోపణలు చేస్తూ కాలయాపన చేయడం మానుకుని, రైతుల ప్రయోజనాల కోసం వెంటనే పంపులను నడిపించాలని డిమాండ్ చేశారు. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నప్పటికి పంపులను ఆన్ చేయకపోవడం వల్ల రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. తాము అధికారంలో ఉన్న సమయంలో ఎండాకాలంలో కూడా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి పంటలను కాపాడిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. రైతులు ఎవరి దయా దాక్షిణ్యాలపై ఆధారపడే వారు కాదని, కష్టపడి పంటలు పండించుకునే స్వభావం రైతుల దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికల హామీలను అమలు చేయడంతో పాటు, కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను నడిపి రైతుల పంట పొలాలకు సాగునీరు అందిం చాలని డిమాండ్ చేశారు. అదే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వృద్దులు, వికలాంగులు మరియు చిట్యాల,టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల మరియు భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గేట్లు వేసి ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం దేనికి సంకేతం..?

- సింగరేణి కార్మికుల హక్కుల కోసం, వారి సమస్యలు తెలుసుకోవడానికి వస్తే అడ్డుకోవడం సరికాదు..
- నన్ను అడ్డుకుంటే నిజాలు ఆగవు. సింగరేణి కార్మికుల కోసం పోరాటం ఆగదు...
- ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారు.. ఆత్మ పరిశీలన చేసుకోవాలి..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**భూపాలపల్లి సెప్టెంబర్ 4 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి సింగరేణి ఏరియా 5 ఇంక్లైన్ నందు కార్మికులతో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజీ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు,టిబిజికెఎస్ నాయకులు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రశ్నించడానికి వచ్చిన తనను గేట్లు వేసి, సెక్యూరిటీ సిబ్బంది ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. తాము ఎలాంటి సంఘ విద్రోహ శక్తులం కాదని, ప్రజలు మరియు కార్మికుల హక్కుల కోసం ప్రశ్నించే బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు కనీస అవసరాలైన షూస్, పనిముట్లు, మైనింగ్‌లో బొగ్గు ఉత్పత్తికి అవసరమైన డ్రిల్ బిట్స్, ఇతర సౌకర్యాలు సక్రమంగా అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన సామగ్రిని కొనుగోలు చేయలేకపోతు న్నామని యాజ మాన్యం చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు ఎగుమతి చేసిన బొగ్గు కి సంబంధించిన బకాయిలను సకాలంలో చెల్లించకపోతే సింగరేణి సంస్థ ఆర్థికంగా ఎలా నిలబడుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొస్తే తప్ప కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణతో పాటు కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్మికులకు 1000 క్వార్టర్ల నిర్మాణం, రామప్ప కాలనీలో సుమారు వెయ్యి క్వార్టర్ల ఏర్పాటు,ప్రమాదాలు--ఆరోగ్య సమస్యల సమయంలో కార్మికులకు అండగా నిలబడామని గుర్తు చేశారు. సుభాష్ కాలనీ, యాదవ, కృష్ణ కాలనీ లో సింగరేణి భూములల్లో ఇళ్లు నిర్మించుకున్న కార్మికులకు ఇళ్ళ పట్టాల సమస్య పరిష్కారానికి ప్రత్యేక జీవో తీసుకొచ్చి, వారికీ సొంత ఇంటి హక్కు కల్పించామని తెలిపారు. భూపాలపల్లి అభివృద్ధిలో బస్ డిపో, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, విద్యా--వైద్య రంగాల అభివృద్ధికి తీసుకున్న చర్యలు, ఇక్కడి ప్రజల పిల్లలు మెడిసిన్ చదవడానికి మెడికల్ కాలేజీ ఎవరూ తీసుకొచ్చారు, ఎవరి హయాంలో భూపాలపల్లి అభివృద్ధి జరిగింది ప్రజలకు తెలుసన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీలలో ఏ ఒక్కటి ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. తెలంగాణలో నెలకొన్న పరిస్థితులపై ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కట్టిన ప్రాజెక్టులను సమర్థవంతంగా వినియోగించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రశ్నించే వారిపై ఎదురుదాడి చేయడం మానుకుని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సంబరాలు చేసుకోవడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, వృద్ధాప్య పెన్షన్ల పెంపు, రైతు బంధు, రైతు బీమా తదితర అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది సంబరాలు చేసుకునే సమయం కాదు, ఆత్మపరిశీలన చేసుకునే సమయం. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు, సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకుని, బాధ్యతాయుతంగా పాలన సాగించాలని హెచ్చరించారు.

# మరిపెడ మండలంలో భారత రాష్ట్ర సమితి మహా ధర్నా

- 1000 రోజుల కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్. - మహిళా లోకాని కి 2500 రాక పాయె
- కొత్త పింఛన్ల కోసం అప్లికేషన్ ల డేట్ లు పొడిగింపు తోనే సరి-వృద్ధులు 4000 పెన్షన్
- పెళ్లి కూతురుకితులం. బంగారం రాక పాయె.
- రైతుబంధు రాకపాయె -రైతు బీమా లేక పాయె.
- మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్
- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**మరిపెడ , సెప్టెంబర్ 04(పీపుల్స్ డైరీ):** భారత రాష్ట్ర సమితి పార్టీ, ఆధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ 1000 రోజులు ధగా పాలనపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో 420 అడుగుల కాంగ్రెస్ అమలు కాని హామీల ఫ్లెక్సీలో ముద్రించి పార్టీ శ్రేణులతో ధర్నా మరిపెడ పట్టణ కూరగాయల మార్కెట్ దగ్గర మరిపెడ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్ పాల్గొని మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ , మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు , యువ నాయకులు రవిచంద్ర నాయక్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిండా ముంచిందని, ఒక్క ఫ్రీ బస్ తప్ప ఏ హామీ నీ అమలు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రజలను నట్టేట ముంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆరోగ్యానికి అమలు సంతకాలతో కూడిన బుక్ లెట్ ను ప్రజలకు చూపించారు. మహిళలకు 2500 వృద్ధాప్య వితంతు పెన్షన్లు నెలకు 4000 వికలాంగుల పెన్షన్లు 6000,500లగ్యాస్, సిలెండరీని,, పెళ్లికూతురుకు తులం బంగారం అందిస్తానని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో కుర్చీ నెక్కిన రేవంత్ రెడ్డి ప్రజలను నట్టేట ముంచారని అన్నారు. రైతులకు రైతుబంధు రాకపోయే రైతు బీమా లేకపాయ కాలువలలో సాగునీరు తేవడంలో వైపల్యం చెందిన ముఖ్యమంత్రిని, మోసపూరిత ప్రజాపాలనను ఎండగట్టాలని రెడ్యా నాయక్ ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని అపర భగీరథుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత, కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని భారత రాష్ట్ర సమితి ప్రజలఆశీర్వదించాలని ప్రజలను కోరారు. వరుసగా వారం రోజులలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పరిపాలన పైబిఆర్ఎస్ పార్టీశ్రేణులు, పోరాడాలని పార్టీ, కార్యక్రమాల, కార్యాచ రణపైకార్యకర్తలకునాయకులకు, రెడ్యా నాయక్ దిశానిర్దేశం, చేశారు. ప్రతిమండలం లోని, పార్టీశ్రేణులు, సమన్వయంతో పనిచేస్తూ, ప్రతిగ్రామంలో, కార్యక్రమాలనుప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు, సూచించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శారదా రవీందర్,మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి గౌడ్,సర్పంచ్ కాలు నాయక్, మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న, అజ్మీరా రెడ్డి, గండి మహేష్ గౌడ్,మహిపాల్ రెడ్డి,మైనార్టీ నాయకులు లతీఫ్,మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్,కొమ్ము చెంద్రశేఖర్, సర్పంచ్ అయూబ్ పాషా,విరారం సర్పంచ్ రాములు, గుండెపుడి సర్పంచ్ లకవత్ రవి కుమార్ , గుండెపుడి ఉప సర్పంచ్ గడ్డం ఉప్పిరెడ్డి, గంధసిరి కృష్ణ,దుస్సా నరసయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు,కౌన్సిలర్లు వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు యాదవ యూత్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కమలాపూర్ సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో యాదవ కులస్తుల యూత్ కమిటీ ఎన్నుకున్నారు. గోకుల్ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక. ఈ సందర్భంగా గోకుల్ శ్రీకృష్ణ యూత్ అధ్యక్షునిగా వంగ అశోక్, ఉపాధ్యక్షుడు భాష బోయిన అఖిల్, ప్రధాన కార్యదర్శి పాక నాగరాజు, కార్యదర్శి పాకరాజు లను నూతనంగా ఎన్నుకోబడిన ఈ ఎన్నికకు ఒక ప్రత్యేకత ఉంది. గోకుల్ శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా అశోకుని ఎన్నుకోవడం ఇది మూడవసారని యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వంగ అశోక్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఏకగ్రీవంగా యూత్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు యూత్ సభ్యులకు యాదవ కులస్తులకు అభినందనలు తెలియజేశాడు.

# బిఎల్‌ఏలకు తగు సూచనలు చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**వీణవంక సెప్టెంబర్ 04( పీపుల్స్ డైరీ) :** మండలంలో సర్ 2 ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో తెలుసుకోవడానికి హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సర్ ఇంచార్జి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కొండపాక గ్రామంలో 97,98 బూతులలో నోటీసులు వచ్చిన వారి ఇండ్లకు బిఎల్ఏ ,బిఎల్ వో లతో కలిసి వెళ్లి వారితో మాట్లాడి సంబంధిత ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కువ శాతం నోటీసులు వచ్చినవారిలో 2002 లో ఓటు వేసిన దానికి వాళ్ళ వారసుల వయస్సు తేడా వచ్చినవారున్నారని తండ్రి పేరు ఇంటి పేరులో తేడా ఉన్నవాళ్ళు 2002 ఓటర్ లిస్టు మ్యాపింగ్ కు సంబంధించి సరియయిన సమాచారం ఇవ్వని వాళ్ళు ఉన్నారని అన్నింటికీ దగ్గరుండి ఆధారాలు సేకరించి తుది జాబితాలో వీరందరి ఓట్లు నమోదు అయ్యే విధంగా పని చేయాలని బిఎల్ఏ లకు నరేందర్ రెడ్డి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నియోజకవర్గ ఈఆర్వో కోఆర్డినేటర్ మొలుగూరి సదయ్య, గ్రామ సర్పంచ్ దాట్ల వీరాస్వామి, ఈదునూరి పైడి కుమార్, మ్యాడగొని శ్రీనివాస్ మహమ్మద్ సజ్జు బిఎల్ఏ లు రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# సైదాబాద్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం

### జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో..



**జమ్మికుంట. సెప్టెంబర్ 03 పీపుల్స్ డైరీ :**పకృతి వ్యవసాయం ప్రాజెక్టు లో భాగంగా ఈరోజు సైదాబాద్ గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ గారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నవధాన్యాలు భూమిలో చల్లుకోవడం వల్ల కర్బన శాతం ఏ విధంగా పెరుగుతుంది అనేది తెలియజేయడం జరిగింది మరియు బీజమృతంతో విత్తన శుద్ధి చేయడం వలన విత్తనానికి ఆశించే తెగులను ఏ విధంగా నివారించుకోవచ్చును వివరించడం జరిగింది 200 లీటర్ల జీవమృతం ఒక ఎకరానికి పారించడం వల్ల కలిగే ప్రయోజనం తెలియజేయడం జరిగింది. కాలి బాటలు మరియు నారు కొనలను చుంచటం వలన మోగి పురుగు సమస్య గురించి వివరించారు మరియు ఏ డబ్ల్యు డి పైప్స్ యొక్క ప్రత్యేకతను రైతులకు వివరించడం జరిగినది కషాయాలను ఉపయోగించి పురుగు సమస్య ఏ విధంగా నివారించుకోవచ్చును తెలియజేయడం జరిగింది. గ్రోత్ ప్రమోటరుగా పంచగవ్య,ఫిష్ అమినోయాసిడ్ ఏ విధంగా ఉపయోగపడుతుంది తెలియజేయడం జరిగింది. రైతుల సమక్షంలో 50 లీటర్ల అగ్నిస్రం మరియు దశపర్ణి కాషాయం తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు సైదాబాద్ ఫీల్డ్ కోఆర్డినేటర్ దాట్ల రమాదేవి, రాము తదితరులు పాల్గొన్నారు.

# గీతామందిర్‌లో మహిళల గోపూజలు



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 4 :** హుస్నాబాద్ పట్టణంలోని గీతామందిర్‌లో గోకులాష్టమి (శ్రీకృష్ణాష్టమి) సందర్భంగా మహిళలు గోపూజలు నిర్వహించారు. గోమాతకు చీర, ఓడి బియ్యం సమర్పించి, వివిధ రకాల పండ్లు, గోగ్రాసాన్ని నైవేద్యంగా అందించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది శ్రీకృష్ణాష్టమి వరకు ప్రతి అష్టమి రోజున గోపూజలు నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకురాలు మాడిశెట్టి హేమలత తెలిపారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణ**



**వీణవంక సెప్టెంబర్ 04( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వావిలీల సత్యనారాయణ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల లోపు రుణమాఫీ చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రెండు వందల ఉచిత విద్యుత్, పింఛన్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇవి ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేసి తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని వారు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత బలోపేతం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ధర్నాలు, రాస్తారోకోల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు ఇటువంటి దుష్ప్రచారాలను మానుకోవాలని వారు అన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి బీఆర్ఎస్ నుంచి భారీగా చేరికలు





**హుజురాబాద్, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ)** :హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భారీగా చేరారు. మండల అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి తిరగమల్ల నాగార్జున మాట్లాడుతూ.. బహుజనులు, పీడిత ప్రజల హక్కుల కోసం ఏర్పాటు చేసిన పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామంలోని ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఎగిరే వరకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి బొడ్డు సురేష్ పాల్గొన్నారు. అనంతరం రంగాపూర్ గ్రామ పార్టీ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బొడ్డు దేవదాసు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండ ఇస్సాకు, కోశాధికారిగా బొడ్డు తిరుపతి, అధికార ప్రతినిధిగా శ్రీనాథ్, ఉపాధ్యక్షుడిగా బొడ్డు సుమన్, కార్యదర్శులుగా బొడ్డు మహేందర్, బొడ్డు శ్రీను, బండ రాజేందర్, తునికి రమేష్, బండ రమేష్ తదితరులను ఎన్నుకున్నారు.


## కొండా దంపతుల డిమాండ్లు..? ఆ రెండు పార్టీలతో చర్చలు!

**రెండు కీలక అసెంబ్లీ స్థానాలపై పట్టుబడుతున్నట్లు ప్రచారం**

వరంగల్ రాజకీయాలు వేడెక్కాయి. మాజీ మంత్రి కొండా సురేఖ దంపతుల చుట్టూ రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. పార్టీ మారే అవకాశాలపై జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ.. రెండు ప్రధాన పార్టీల నేతలతో వారు జరుపుతున్న మంతనాలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. తమకు తగిన ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు రెండు కీలక అసెంబ్లీ స్థానాలు కేటాయించే పార్టీ వైపు వెళ్లాలనే ఆలోచనలో కొండా దంపతులు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇందులో భాగంగా ఓ ప్రధాన ప్రాంతీయ పార్టీతో పాటు మరో పార్టీకి చెందిన ముఖ్య నేతలతోనూ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ మంతనాలు శుక్రవారం రాత్రిలోపు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉ ఒదనే ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖపై కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి మీడియా ముందుకు వచ్చారు. కొండా దంపతుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. మీడియా, సోషల్ మీడియాలో హైలైట్ కావడానికే అర్థరహిత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఒకవైపు సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు.. మరోవైపు ప్రత్యామ్నాయ రాజకీయ మార్గాలపై కొండా దంపతుల మంతనాలతో వరంగల్ కాంగ్రెస్‌లో అయోమయం నెలకొంది. ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

## రేవంత్‌పై విమర్శలు చేస్తే సహించం: గుండు సుధారాణి

**సురేఖపై కుట్రలు చేయాల్సిన అవసరం రేవంత్ కు లేదని వ్యాఖ్య**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమన్న సుధారాణి రాష్ట్రంలో అచ్చు కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అంటూ ఎలాంటి వర్గాలు లేవని... పార్టీలో ఉన్న వారంతా ఒకే జెండా, ఒకే సిద్ధాంతం ప్రాతిపదికగా పనిచేస్తున్నారని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నూతన ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. బీసీ వర్గానికి చెందిన తనకు ఊహించని విధంగా 'కుడా' ఛైర్‌పర్సన్ స్థానాన్ని కట్టబెట్టి గౌరవించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో బర్తరఫ్‌కు గురైన మాజీ మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితల వైఖరిపై సుధారాణి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం సోషల్ మీడియాలో పబ్లిసిటీ పొంది హైలైట్ అవ్వాలనే ఉద్దేశంతోనే కొండా సుస్మిత ఆధారాలు లేని, అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ముఖ్యమంత్రిపై కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై కానీ కొండా కుటుంబం లేనిపోని విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా శ్రమిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కొండా సురేఖను తొలగించారు.. పొంగులేటి సంగతి ఏమిటి?: హరీశ్ రావు

- **రేవంత్ ను వ్యక్తిగతంగా విమర్శించారనే కొండా సురేఖపై వేటు వేశారన్న హరీశ్**
- **22ఏ పేరుతో రైతులను పీడిస్తున్న పొంగులేటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న**
- **భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నాడని మండిపాటు**





తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బంధీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

## ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు: కొండా సురేఖ స్పష్టీకరణ

- **తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న పోస్టులను ఖండించిన కొండా సురేఖ**
- **క్రమశిక్షణ చర్యల కింద కేబినెట్ నుంచి సురేఖకు ఉద్వాసన**
- **కుమార్తె వ్యాఖ్యలపై ఇచ్చిన షోకాజ్ నోటీసుతో మొదలైన వివాదం**
- **అధిష్ఠానాన్ని బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని రేవంత్ రెడ్డిపై ఆరోపణ**
- **కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేసిన మాజీ మంత్రి**



తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు. గత నెలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది. కాగా, కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీలో చేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ "నేను ఎక్కడికీ వెళ్లడం లేదు" అని స్పష్టం చేశారు.

## పిల్లల కోసం ప్రతిదీ ముందే చేసేస్తున్నారా?

**ఈ 5 అలవాట్లు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చు!**

- **పిల్లల ప్రతి సమస్యను తల్లిదండ్రులే పరిష్కరించడమే లాన్‌మోవర్ పేరెంటింగ్**
- **చిన్న వైఫల్యాలతో పిల్లలకు విలువైన పాఠాలు**
- **ప్రతి విషయంలో పిల్లల తరఫున మాట్లాడటం మంచిది కాదు**
- **చిన్న అసౌకర్యాలు ఎదుర్కోవడం కూడా ఎదుగుదలలో భాగమే**
- **పిల్లల సమస్యలను పరిష్కరించడం కంటే పరిష్కారం వెతకడం నేర్పాలి**



పిల్లలు కష్టపడుతుంటే తల్లిదండ్రులు చూడలేరు. అందుకే వాళ్ల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వస్తుంటారు. హోంవర్క్ మర్చిపోయినా, తక్కువ మార్కులు వచ్చినా, స్నేహితుడితో గొడవ జరిగినా.. సమస్యను మనమే పరిష్కరించేస్తే పిల్లలకు ఇబ్బంది ఉ ఒదదనుకుంటాం. కానీ ప్రతిసారీ పిల్లల దారిలోని అడ్డంకులను తల్లిదండ్రులే తొలగిస్తే.. వారు స్వయంగా సమస్యలను ఎదుర్కోవడం ఎప్పుడు నేర్చుకుంటారు? ఈ తరహా పేరెంటింగ్‌నే 'లాన్‌మోవర్ పేరెంటింగ్' అంటారు. గడ్డిని కోసుకుంటూ ముందుకు వెళ్లే లాన్‌మోవర్‌లా.. పిల్లల దారిలోని ప్రతి కష్టాన్ని ముందుగానే తొలగించడం దీని లక్షణం. మీలో ఈ 5 అలవాట్లు ఉన్నాయా చూసుకోండి..

### 1. పిల్లలు ప్రయత్నించేలోపే పరిష్కరిస్తున్నారా?

పిల్లలు స్నేహితుడితో గొడవపడ్డారని వెంటనే వారి తల్లిదండ్రులకు ఫోన్ చేయడం, అసైన్‌మెంట్ కష్టంగా ఉ ఒదని మీరే పూర్తి చేయడం వంటివి లాన్‌మోవర్ పేరెంటింగ్‌కు ఉదాహరణలు. సమస్య వచ్చినప్పుడు ముందుగా "నువ్వు ఏమైనా చేయగలవా?" అని పిల్లల్నే ఆలోచించేలా చేయడం మంచిది.

### 2. పిల్లల ఓటమిని మీరు తట్టుకోలేకపోతున్నారా?

తక్కువ మార్కులు రావడం, డెడ్‌లైన్ మిస్ కావడం, ఏదైనా మర్చిపోవడం చూసి వెంటనే జోక్యం చేసుకోకండి. వయసుకు తగిన చిన్న తప్పులు, వైఫల్యాలు పిల్లలకు మంచి పాఠాలు నేర్పుతాయి. తప్పు నుంచి నేర్చుకునే అవకాశం ఇవ్వాలి.

### 3. పిల్లల తరఫున మీరే ప్రతిసారీ మాట్లాడుతున్నారా?

పిల్లలకు సమస్య వచ్చిన ప్రతిసారీ తల్లిదండ్రులే మాట్లాడటం వల్ల.. తమ అభిప్రాయాన్ని చెప్పడం, సమస్యను వివరించడం వంటి నైపుణ్యాలు పిల్లల్లో పెరగవు. అవసరమైనప్పుడు అండగా నిలవాలి కానీ, ప్రతి సందర్భంలో పిల్లల తరఫున మనమే మాట్లాడకూడదు.

### 4. ప్రతి అసౌకర్యం నుంచి కాపాడుతున్నారా?

ఆటలో ఓడిపోవడం, స్నేహితుడితో అభిప్రాయ భేదం రావడం, కొత్త విషయం నేర్చుకుంటూ విసుగు చెందడం.. ఇవన్నీ జీవితంలో సహజమే. ప్రతి చిన్న ఇబ్బందికీ తల్లిదండ్రులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇలాంటి అనుభవాలే నిరాశను తట్టుకోవడం, ఓటమిని అంగీకరించడం నేర్పుతాయి.

### 5. పిల్లలు స్వయంగా చేయగల పనులను కూడా మీరే చేస్తున్నారా?

స్కూల్ బ్యాగ్ సర్దుకోవడం, వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవడం, చిన్న నిర్ణయాలు తీసుకోవడం వంటి పనులను పిల్లలే చేయనివ్వాలి. తల్లిదండ్రులు వాటిని వేగంగా లేదా మెరుగ్గా చేయగలిగినా.. పిల్లలకు స్వయంగా ప్రయత్నించే అవకాశం ఇవ్వడం మరింత ముఖ్యం. పిల్లలను కాపాడటం ఎంత ముఖ్యమో.. సమస్యలను ఎదుర్కొనేలా తయారు చేయడం కూడా అంతే ముఖ్యం.

## దమ్ముంటే హరీశ్ రావు భార్య నాపై పోటీ చేయాలి: కవిత

- **తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్న కవిత**
- **తాను సీఎం కావాలని కోరుకుంటున్నానని వెల్లడి**
- **బీజేపీతో హరీశ్ రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపణ**



తెలంగాణలో రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి చేరాయి. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత... బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ధైర్యముంటే హరీశ్‌రావు తన భార్యను తనపై పోటీకి దింపాలని బహిరంగ సవాల్ విసిరారు. తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించిన కవిత... హరీశ్‌రావు నేరుగా బరిలోకి రాకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమని భావిస్తే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన తన భార్యను బరిలోకి దించవచ్చని, ఆమె తనపై పోటీ చేసినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. గతంలో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేసిన కవిత... వచ్చే ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు సంకేతాలిచ్చారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను కవిత బహిరంగంగా వెల్లడించారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు బీజేపీతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

- బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, అవినీతి ఆరోపణలపై విమర్శల దాడి
- హామీల అమల్లో ఘోర విఫలం..
- రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవు
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించని నైజం

**కమలాపూర్ సెప్టెంబర్ 04 (పీపుల్స్ డైరీ ) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ అక్రమంగా కోట్లాది రూపాయలు దండుకుంటోందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కమలాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల పాలన తీరుపై సంచలన ఆరోపణలు చేశారు.

### భూముల బ్లాక్‌లిస్ట్, బెదిరింపు రాజకీయాలు:

హైదరాబాద్ పరిధిలోని లక్షలాది ఎకరాలను, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి ఎకరాల భూములను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, భూ యజమానులను, వ్యాపారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు అక్రమంగా సంపాదిస్తున్నారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. వట్టినాగులపల్లి సమీపంలోని 22 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సుమారు రూ.2,000 కోట్ల విలువైన ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులను బెదిరించి దక్కించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు యత్నిస్తున్నారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వ్యాపారులు స్వచ్ఛందంగా, పారదర్శకమైన 'వైట్ మనీ' రూపంలోనే బీఆర్ఎస్ పార్టీకి విరాళాలు ఇచ్చారని, కానీ కాంగ్రెస్ నాయకులు ప్రైవేట్ వ్యక్తులను బెదిరించి భూములు, సొమ్ము గుంజుకుంటున్నారని విమర్శించారు.




### అమలు కాని హామీలు స్కామ్‌ల పాలన

కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కామ్‌లకు పాల్పడుతున్నారని స్వయంగా ఆ పార్టీ మంత్రులే వ్యాఖ్యానిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. రైతులకు ఇస్తామన్న రూ.15,000 రైతుబంధు/రైతుభరోసా దక్కడం లేదు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం విఫలమైంది. రైతు బీమా ఇన్సూరెన్స్ రెన్యూవల్ కూడా చేయలేదు. వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.12,000 సాయం ఊసే లేదు. విద్యార్థులకు రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ నీటిమూటగా మారింది. వృద్ధులకు రూ.4,000 పింఛన్ ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వడం లేదు.

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్లక్ష్యం:

గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కమలాపూర్, గూడురు, మరిపల్లి గూడెం ప్రాంతాల్లో రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. మౌలిక సదుపాయాల కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.4.92 కోట్లు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు టెండర్లు కూడా పిలవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, ఈ 1000 రోజుల కాలంలో కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు కొట్టుకుంటూ, తిట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని, వాళ్లకు డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించారు.

# వేయి రోజుల మోసంపై రైతుల సమరభేరి-హుస్నాబాద్‌లో వంటావార్పు

- రైతుల కన్నీళ్లకు కారణమైన ప్రభుత్వాన్ని వదిలిపెట్టం- వొడితల సతీష్ కుమార్
- హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు -మాజీ ఎంపీ వినోద్ కుమార్
- వంట వార్పు విజయవంతం-బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య

**సైదాపూర్ సెప్టెంబర్ 4: (పీపుల్స్ డైరీ)** :ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 1000 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం హుస్నాబాద్ మండలం పందిళ్ల స్టేజి వద్ద రైతు సదస్సు, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులపై ప్రేమ ఒలకబోసిన కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా రోజుకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. రైతుబంధు, రైతుభరోసా, రుణమాఫీ, పంటలకు మద్దతు ధర, సాగునీరు, ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాలు వంటి అంశాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. "ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావచ్చు.. కానీ ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలన సాగించలేరు" అని బోయినపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు.



### హామీలన్నీ ఏమయ్యాయి?-మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలకు నెలకు ₹2,500, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు తులం బంగారం, కేసీఆర్ కిట్, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ఏమి చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "ఎన్నికల ముందు హామీల వర్షం.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాటల మాయాజాలం. ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన?" అని ప్రశ్నించారు. రైతుల విషయంలోనూ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే.. రుణమాఫీ, రైతుభరోసా, సాగునీరు, ఎరువులు, విత్తనాల విషయంలో స్పష్టత లేకుండా ప్రభుత్వం రైతులను అయోమయానికి గురిచేస్తోందని మండిపడ్డారు. గౌరవెల్లి ప్రాజెక్టు దాదాపు 99 శాతం పనులు పూర్తయినప్పటికీ, మిగిలిన పనులను పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సతీష్ కుమార్ ఆరోపించారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. "రైతు సంక్షేమం అంటే సభల్లో ప్రసంగాలు చేయడం కాదు.. రైతు పొలానికి నీరు, పంటకు ధర, రైతు చేతికి పెట్టుబడి అందించడం. రైతు కష్టాన్ని అర్థం చేసుకోని ప్రభుత్వం ఎంతకాలం అధికారంలో ఉన్నా ప్రజల ఆగ్రహం నుంచి తప్పించుకోలేదు" అని సతీష్ కుమార్ అన్నారు.

### ప్రజల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ ప్రజల తరఫున మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడుతుందని నాయకులు హెచ్చరించారు. రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని స్పష్టం చేశారు. "ఇది కేవలం వంటావార్పు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల నిరసనకు నాంది. ఇది రైతుల సమ-రభేరి. హామీలు అమలు చేసే వరకు, రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు" అని వొడితల సతీష్ కుమార్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ టౌన్‌తో పాటు ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్, చిగురుమామిడి, కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా ఆరు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సైదాపూర్ పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య సింగిల్ విండో అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎంపిటీసీ సభ్యులు ఓదెలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చెక్ డ్యామ్ నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు-పిల్లి రవి యాదవ్

- పక్కన ఉన్న పది మంది రైతుల పొలాల పంటకు దూరమయ్యారు-సుంకరి సంపత్

**వీణవంక సెప్టెంబర్ 04( పీపుల్స్ డైరీ)** :మండలం లోని కలువల గ్రామానికి బ్రాహ్మణపల్లి గ్రామానికి మధ్యలో ఉన్న వాగు పైన నిర్మించిన చెక్ డాం నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల బ్రాహ్మణపల్లి గ్రామంలోని 10 మంది రైతులు గత ఐదు సంవత్సరాలుగా తమ పొలాల్లో పంట వేసుకోవడానికి దూరమయ్యారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ ఆరోపించారు. ఈరోజు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ తో కలిసి బ్రాహ్మణపల్లి గ్రామంలో చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతుల యొక్క పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరంలో కల్వల ప్రాజెక్టుకు దిగువన ఉన్న వాగుకు బ్రాహ్మణపల్లి గ్రామ శివారుని అనుకొని నిర్మాణం చేయడం జరిగింది. ఈ చెక్ డాం నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా , కరకట్ట నిర్మాణం సరిగా చేయకపోవడం వలన అదే విధంగా చెక్ డాం మత్తడి ఎత్తు ఎక్కువ ఉండడం వలన వర్షంలో వచ్చిన నీరుకు వాగు పొంగి పొర్లడంతో దాని పక్కనే అనుకోని ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామంలోని 10 మంది రైతులకు సంబంధించినటువంటి సుమారు 12 ఎకరాల భూమి కరకట్ట తెంపుకొని మొత్తం కయ్యాలు పేట్టి మట్టి మొత్తం కొట్టుకపోవడం జరిగింది. ఐదు సంవత్సరాలుగా ఆ రైతులు తమ పంట భూములలో ఒక్క కర్ర కూడా పెట్టకుండా నానా అవస్థలు పడుతున్నారు అని వారు అన్నారు. చెక్ డాం కరకట్ట తెగిపోయిన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ ని ఇంజనీర్ అధికారులను ఎంత మొర పెట్టుకున్న నష్టపరిహారం చెల్లిస్తామని కొట్టుకపోయిన మట్టిని పోయిస్తామని అప్పటి కాంట్రాక్టర్ కర్ణకర్ రావు బాండ్ పేపర్ పైన రాతపూర్వ మైన హామీ ఇవ్వడం జరిగింది. ఇంతవరకు అది అమలుకు నోచుకోలేదు ఈ చెక్ డ్యామ్ నిర్మాణంలో ఇంజనీర్ల వైఫల్యం స్పష్టంగా కనబడుతుంది. అని వాగు యొక్క వరద నీటి అంచనని కరకట్ట యొక్క ఎత్తు నిర్మాణం మత్తడి నిర్మాణం లోప భూష్టంగా ఉండడం వల్లనే ఈ రోజులు పది మంది రైతులు నష్టపోవాల్సి వచ్చింది అని వారు తెలిపారు. ఇంతవరకు అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఈ రైతుల సమస్యలు పట్టించుకున్న పాపను పోలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే ఇరిగేషన్ అధికారులు ఈఈ జిల్లా కలెక్టర్ వెళ్లి ఈ చెక్ డ్యామ్ యొక్క నిర్మాణం వలన నష్టపోయిన రైతుల యొక్క భూములను పరిశీలించి వారికి నష్టపరిహారం అందించే విధంగా అదేవిధంగా ఆ పంట పొలాలకు సాగు యోగ్యమయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టేలాని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ గ్రామంలోని రైతంగానికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా రైతులందరినీ ఐక్యం చేసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు పరిణామాలకు ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు సంగ మల్లేష్, కాడ కొమురయ్య, కాడ మల్లేష్, మండల నాగరాజు, మండల రాజయ్య, మండల చంద్రమౌళి, గెల్లు తిరుపతి, మండల మల్లేష్, మండల గట్టయ్య, మండల కొమురయ్య, తెడ్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు



# వీహెచ్ తర్వాత నేనే సీనియర్.. ఒక్క పోటుతో కూల్చేశారు: చిన్నారెడ్డి

### ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించడంపై చిన్నారెడ్డి ఆవేదన



తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తనను తప్పించబడటంపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చిన్నారెడ్డి మండిపడ్డారు. ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన నాటి నుంచి తాము ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నామని, క్రమశిక్షణతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన తనను 'ఒక్క పోటుతో కూల్చేశారని' ఆవేదన వ్యక్తం చేశారు. పదవి నుంచి తొలగించిన అనంతరం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలోని తన సొంతూరు జయన్న తిరుమలాపురంలోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రస్తుతం పార్టీలో తలెత్తిన ఈ సమస్యలకు, తనపై జరిగిన చర్యలకు ఎంపీ, పీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి మాత్రమే ప్రధాన కారణమని చిన్నారెడ్డి నేరుగా ఆరోపించారు. స్థానిక పరిణామాల నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు ఆధారంగా మల్లు రవి ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు.మాజీ మంత్రి కొండా సురేఖ ఆమె బర్తరఫ్ వేళ అధిష్ఠానంతో మాట్లాడేందుకు ఢిల్లీకి వెళ్లినా ఫలితం దక్కలేదని... అందుకే తన పరిస్థితి కూడా అలాగే మారుతుందనే ఉద్దేశంతో తాను ఢిల్లీకి కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు కానీ వెళ్లేందుకు ప్రయత్నించలేదని స్పష్టం చేశారు.పార్టీలో వి.హనుమంతరావు తర్వాత అత్యంత సీనియర్ నాయకుడిని తానేనని చిన్నారెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 42 మంది ఎమ్మెల్యేలతో వనపర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించి, సంతకాల సేకరణతో ఉద్యమానికి ఊపిరి పోసిన చరిత్ర తనదని పేర్కొన్నారు. తనకు పదవి ఇచ్చేటప్పుడే ఉత్తర్వుల్లో ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితి విధింపు లేకుండా 'తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు' మాత్రమే అని ఇచ్చారని, పైగా కేబినెట్ హోదా ఉన్నప్పుడే తాను ప్రోటోకాల్ సదుపాయాలను వదులుకున్నానని చెప్పారు. తన కుమారుడికి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రిని ఎప్పుడూ కోరలేదని, పదవి ఉన్నా లేకున్నా తన వ్యక్తిగత గౌరవం తనకు ఉంటుందని, భవిష్యత్తు కార్యాచరణపై కార్యకర్తలతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

# కేసీఆర్ చాలా మంచోడు: కొండా సురేఖ


### కేసీఆర్ తమను హుందాగా రిసీవ్ చేసుకునేవారని వెల్లడి



మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

# రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రహస్యాలు బహిర్గతం

### 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ ఖాతా నిర్వాహకులపై సీఎస్‌వో ఫిర్యాదు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు సంబంధించిన అత్యంత రహస్య భద్రతా సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారన్న ఆరోపణలపై 'తెలుగు స్క్రైబ్' అనే ఎక్స్ ఖాతా నిర్వాహకులపై కేసు నమోదైంది. సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.రేవంత్ రెడ్డి జులై 13న ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనకు సంబంధించి ఆయన నిమిషం-నిమిషం కార్యక్రమం, జడ్-ప్లస్ భద్రతా ఏర్పాట్లు, సీఎస్‌వో అధికారిక మొబైల్ నంబర్, అత్యవసర పరిస్థితుల కోసం సీఎం బ్లడ్ గ్రూప్ వంటి సున్నితమైన వివరాలతో కూడిన వైర్‌లెస్ సందేశాన్ని సీఎం ప్రైవేట్ సెక్రటరీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులకు పంపించారు. అయితే, అదే రోజు ఈ రహస్య సమాచారాన్ని 'తెలుగు స్క్రైబ్' తమ ఎక్స్ ఖాతాలో ప్రచురించింది. దీంతో సీఎం భద్రతకు సంబంధించిన వ్యూహాత్మక వివరాలు బహిర్గతమయ్యాయి.ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సీఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కేబీ ఫ్రాంక్లిన్, జులై 14న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన సమాచారం బయటకు రావడం భద్రతకు ముప్పు కలిగించే చర్య అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారుల్లో ఎవరో ఒకరు ఈ సమాచారాన్ని అక్రమంగా లీక్ చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తొలుత ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో దర్యాప్తు కోసం దీనిని సైబర్ క్రైమ్ పోలీసులకు బదిలీ చేశారు. భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.ఈ కేసు నమోదుపై 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ వేదికగా స్పందించింది. "ఢిల్లీ పర్యటనలపై వార్త రాసినందుకు రేవంత్ రెడ్డి మరో మెడల్ ఇచ్చారు. దేశంలో ఒక సీఎం తన పర్యటనలపై వార్త రాసినందుకు కేసు పెట్టడం ఇదే మొదటిసారి" అని తమ పోస్ట్‌లో పేర్కొంది. గతంలోనూ ఈ సోషల్ మీడియా హ్యాండిల్ ప్రభుత్వం, సీఎంపై విమర్శనాత్మక పోస్టులు పెడుతూ ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్‌లో యూఏపీఏ సెక్షన్ కింద ఈ ఖాతా వివరాలు ఇవ్వాలంటూ పోలీసులు 'ఎక్స్'కు నోటీసులు పంపడం అప్పట్లో చర్చనీయాంశమైంది.



# కిట్టయ్య సాంగ్ కు అనసూయ.. ఫుల్ స్టాప్ పెట్టినట్లేనా?

ఇటీవల పలు కామెంట్స్ తో వార్తల్లో నిలిచిన యాక్ట్రెస్ అనసూయ.. ఇప్పుడు కృష్ణుడి సాంగ్ తో అందరి దృష్టిని ఆకర్షించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా షేర్ చేసిన ఓ డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే వీడియోలో ఆమె డ్యాన్స్ ఎంతగా ఆకట్టుకుందో.. చివర్లో పెట్టిన క్యాప్షన్ అంతకంటే ఎక్కువ చర్చకు దారితీస్తోంది. దీంతో సనాతన ధర్మంపై ఇటీవల తనపై వచ్చిన విమర్శలకు అనసూయ ఇలా ఫుల్ స్టాప్ పెట్టారా? అనే ప్రశ్న వినిపిస్తోంది. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అనసూయ రాధా గెటప్ లో కనిపించారు. ఎరుపు రంగు చీరలో, స్పెషల్ మేకప్ తో ఆమె చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. ఇన్ స్టాగ్రామ్ లో వైరల్ గా మారిన 'తులసి కోమలవేణి.. అనే కన్నడ సాంగ్ కు ఆమె డ్యాన్స్ చేశారు. పాటకు తగ్గట్టుగా చేసిన ఎక్స్ప్రెషన్స్, డ్యాన్స్ మూవ్మెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయితే ఆ వీడియోకు అనసూయ ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు అసలు చర్చకు కారణమైంది. 'కృష్ణుడికి అంతా తెలుసు. నాకు అది చాలు' అంటూ ఆమె పేర్కొన్నారు. అంతేకాదు.. శాంతం, నిగ్రహం, తపస్సు, పవిత్రత, సహనం, సరళత, జ్ఞానం, సాక్షాత్కారం, విశ్వాసం, బ్రహ్మచర్యం వంటి పదాలను కూడా ప్రస్తావించారు. దీంతో తనపై జరుగుతున్న చర్చకు డైరెక్ట్ గా రెస్పాండ్ అవ్వకుండా.. తన నమ్మకాన్ని ఇలా చెప్పారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అనసూయకు సోషల్ మీడియాలో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. యాంకర్ గా కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటిగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా రంగస్థలం, 'పుష్ప' వంటి సినిమాలతో నటిగా తన స్థాయిని పెంచుకున్నారు. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను పంచుకునే ఆమె.. కొన్ని సందర్భాల్లో చేసే వ్యాఖ్యల కారణంగా విమర్శలను కూడా ఎదుర్కొంటున్నారు. ఇటీవల హిందూ ధర్మం, దేవుడి పేరును ఉపయోగించుకోవడం వంటి అంశాలపై ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. కొందరు ఆమెను తీవ్రంగా విమర్శించగా.. అనసూయ కూడా తనదైన శైలిలో స్పందించారు. దీంతో ఆ అంశం కొంతకాలం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఇలాంటి సమయంలోనే కృష్ణుడి సాంగ్ కు రాధగా అనసూయ చేసిన డ్యాన్స్ రావడం ఆసక్తిని పెంచింది.

# నోరుపారేసుకున్న నటి కస్తూరి



కొందరు సెలబ్రిటీలు ఏం మాట్లాడినా, ఏం చేసినా ఖచ్చితంగా వివాదాస్పదం అవుతుంది. ఈ కోవలోకే వస్తారు తమిళ నటి కస్తూరి శంకర్. మనసులో ఎలాంటి భావం ఉన్నా ఉన్నది ఉన్నట్లు ముఖం మీద చెప్పడంతో ఈమె ముందు వరుసలో ఉంటారు. తొలి నుంచి డేరింగ్ అండ్ డాషింగ్ బిహేవియర్‌తో ఏరికోరి వివాదాల్లో చిక్కుకున్నారు కస్తూరి. సినీరంగంలో మహిళలపై వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్‌తో పాటు తమిళనాడులో ఉంటున్న తెలుగువారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఆ తర్వాత కాస్త సైలెంట్ అయినప్పటికీ తిరిగి యాక్టీవ్ అయ్యారు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తుతం హీరో పాత్రలను చూపిస్తున్న విధానంపై కస్తూరి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1991లో ఆతా ఉన్ కోయిలే సినిమా ద్వారా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె.. మూడున్నర దశాబ్దాల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వందకు పైగా చిత్రాల్లో నటించారు. నిప్పు రవ్వ, గాడ్ ఫాదర్, సొగ్గాడి పెళ్లాం, మెరుపు, చిలక్కొట్టుడు, అన్నమయ్య, మా ఆయన బంగారం, ఆకాశ వీధిలో, డాన్ శీను, శమంతకమణి, సింబా వంటి సినిమాలతో తెలుగువారిని పలకరించారు. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకున్న కస్తూరి ఆ తర్వాత తన కెరీర్‌కు కొన్నాళ్లు బ్రేక్ ఇచ్చి ఫ్యామిలీ, పిల్లల కోసం అంకితమయ్యారు. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కస్తూరి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారిపోయారు. సినిమాలే కాదు బుల్లితెరపైనా ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరిస్తున్నారు. తెలుగులో ఆమె నటించిన గృహలక్ష్మీ సీరియల్.. ప్రేక్షకులకు కస్తూరిని దగ్గర చేసింది. ప్రస్తుతం ధర్మస్థల నియోజకవర్గం అనే తెలుగు మూవీలో కస్తూరి శంకర్ నటించారు. ఇందులో నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్‌లో కస్తూరి నటించినట్లుగా వార్తలు వస్తున్నాయి. మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై మేరుం భాస్కర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర, వరుణ్ సందేశ్, వితికా షేరులు ఈ సినిమాలో కీలకపాత్రలు పోషించారు. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 4న ధర్మస్థల నియోజకవర్గం మూవీ వరల్డ్ వైడ్‌గా విడుదలైంది. ఈ సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాల్లో భాగంగా చిత్ర యూనిట్ ఓ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడారు. ఈ మధ్యకాలంలో అన్ని రకాల సినిమాలు వస్తున్నాయి. సినిమాను సినిమాగానే చూడాలని ఒకపక్క ఉంది. తెలుగు సినిమాలు చూస్తూ పెరిగిన దానిని, మాయాబజార్.. కృష్ణార్జున యుద్ధం, ప్రేమాభిషేకం లాంటి సినిమాలు చేసి పెరిగాను. అప్పుడు చూస్తే తెలుగు సినిమాల్లో హీరోలంటే దేవుడు.. దేవుడి అవతారాలు కనిపించేవి. ఆ తర్వాత సాంఘిక చిత్రాలు వచ్చాయి. వాటిలో హీరో పోలీస్, లాయర్, విప్లవకారుడు, న్యాయం కోసం పోరాడే వ్యక్తిగా కనిపించాడు. ఇప్పుడొచ్చే సినిమాల్లో స్మగ్లర్, క్రిమినల్, గ్యాంగ్‌స్టర్ అలాంటి సినిమాలే వస్తున్నాయి. ఇలాంటి వాటి మధ్య ఒక సామాజిక బాధ్యతతో, సామాజిక సందేశంతో వస్తున్న మూవీ అంటే చాలా అరుదు అన్నట్లుగా మారిపోయింది. అలాంటి సినిమాల్లో మా ధర్మస్థల నియోజకవర్గం కూడా ఒకటి అని కస్తూరి చెప్పారు. డైరెక్టర్ ప్రభ గారు నా దగ్గరికి వచ్చిన స్టోరీలో ఒక లైన్ చెప్పారు. అప్పుడే ఆ స్టోరీ నాకు బాగా నచ్చేసింది. నిర్మాత భాస్కర్ గారు ఏఎం రత్నంగారి టీమ్.. నన్ను తెలుగువారిని పరిచయం చేసింది భారతీయుడు చిత్రం. ఆ కనెక్షన్ కూడా నాకుంది. భారతీయుడు, అన్నమయ్య లాంటి సినిమాలు చేసి ఆ తర్వాత పెళ్లి చేసుకుని ఫారిన్‌కి వెళ్లిపోయా. ఇప్పుడు మళ్లీ తిరిగొచ్చి గృహలక్ష్మీగా అందరికి దగ్గరైన కస్తూరిని ఈ సినిమాలో ఎలా చూపిస్తారో అనుకున్నాను. కానీ ఆయన వచ్చి నన్ను దారుణమైన నెగిటివ్ క్యారెక్టర్ చేయించడంతో షాకయ్యా. నేను ఇప్పటి వరకు ఇలాంటి రోల్‌లో అస్సలు చేయలేదు. కస్తూరి అంటే మా ఇంటి ఆడపిల్ల అని అందరూ అనుకునేవారు.. కానీ ఈ సినిమాలో చీర కూడా కట్టనివ్వలేదు అని కస్తూరి తెలిపారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి.



# నా రిటైర్మెంట్ దగ్గరపడిందేమో అని కుటుంబ సభ్యులతో చెప్పాను: తాప్సీ

ప్రముఖ కథానాయిక తాప్సీ కొంత కాలంగా పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి సారించిన సంగతి తెలిసిందే. తాప్సీ ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ 'గాంధారి' ఈరోజు నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. దేవాశిష్ మఖీజా దర్శకత్వంలో, కనికా ధిల్లాన్ నిర్మించిన ఈ చిత్రంలో ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటూ తన బిడ్డ కోసం పోరాడే పవర్‌ఫుల్ తల్లి పాత్రలో తాప్సీ కనిపించారు. ఇష్వాక్ సింగ్, జతిన్ సర్నా, స్వస్తికా ముఖర్జీ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం విడుదలై మంచి స్పందన పొందుతున్న తరుణంలో... తాప్సీ ఇండస్ట్రీ ధోరణిపై చేసిన కొన్ని సంచలన వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ... ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో వస్తున్న కొన్ని రకాల సినిమాలు, మార్కెట్ ధోరణిలను చూస్తుంటే తనకు నటనకు స్వస్తి చెప్పాలనే ఆలోచన వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కథల ఎంపికలో నాణ్యత, ప్రమాణాలు తగ్గించుకుని సినిమాలు చేయాల్సిన పరిస్థితి వస్తే, నటించడం మానేసి ప్రశాంతంగా రిటైర్ అవ్వడమే తనకు ఇష్టమని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా థియేటర్లలోకి వస్తున్న చిత్రాల తీరును గమనించి, "నా రిటైర్మెంట్ సమయం దగ్గరపడిందేమో" అని తన కుటుంబ సభ్యులతో కూడా సరదాగా వ్యాఖ్యానించినట్లు తెలిపారు. తనకు నటనపై ఎంతో ప్రేమ ఉన్నప్పటికీ, ఎలాంటి స్క్రిప్ట్‌నైనా ఓకే చేసేంత గుడ్డి ప్రేమ మాత్రం కాదని తాప్సీ స్పష్టం చేశారు. మార్కెట్ ట్రెండ్స్ మారుతుంటాయని, కానీ మనం చేసే సినిమాలు చరిత్రగా మిగిలిపోతాయని చెప్పారు. పదేళ్ల తర్వాత తన ఫిల్మోగ్రఫీని తిరిగి చూసుకుంటే తనకైనా, తన అభిమానులకైనా సిగ్గుచేటుగా అనిపించకూడదనేది తన తాపత్రయమని వెల్లడించారు. కష్టపడి సంపాదించుకున్న గుర్తింపును కాపాడుకునేందుకు, తన ప్రమాణాలకు తగిన కథలనే ఎంచుకుంటానని ఆమె స్పష్టం చేశారు.

# ఓటీటీలోకి కాంట్రవర్సీ మూవీ



ఇటీవల కొన్ని సినిమాలు విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలు లేదా సంభాషణల విషయంలో కొన్ని సంస్థలు ఈ చిత్రాలను వ్యతిరేకించడంతో అవి థియేటర్లలో విడుదల కావడం లేదు. అలాగే బోల్డ్ కంటెంట్ కారణంగా కూడా కొన్ని సినిమాలు విడుదల కాలేదు. అయితే, ఈ చిత్రాలు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. ప్రేక్షకులు కూడా ఈ చిత్రాలను ఓటీటీలో చూసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అలా థియేటర్లలో నిషేధానికి గురై ఓటీటీలో సంచలనం సృష్టించిన సినిమా 'అన్‌ఫ్రీడమ్'. బాలీవుడ్ దర్శకుడు రాజ్ అమిత్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఉగ్రవాదం, మత ఛాందసవాదం, స్వలింగ సంపర్కం, ప్రేమ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సున్నితమైన అంశాలు ఉన్నాయి. దీంతో 2015లో ఈ చిత్రానికి భారతదేశంలో థియేటర్లలో విడుదలకు ఆమోదం లభించలేదు. 'అన్‌ఫ్రీడమ్' సినిమా కథ వివిధ పాత్రల జీవితాల చుట్టూ తిరుగుతుంది. ఒకవైపు ఇది ఉగ్రవాదం, మత ఛాందసవాదం వంటి సమస్యలను ప్రస్తావిస్తూనే, మరోవైపు తమ సొంత గుర్తింపు, ప్రేమ, తాము కోరుకున్నట్లుగా జీవించే హక్కు కోసం పోరాడుతున్న వ్యక్తుల కథను ఆవిష్కరిస్తుంది. 'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలో విడుదల కోసం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ)కి సమర్పించారు. అయితే, చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, సున్నితమైన అంశాలపై బోర్డు అభ్యంతరం తెలిపి, పలు మార్పులను సూచించింది. స్వలింగ సంపర్కానికి సంబంధించిన డైలాగులు, శృంగార సన్నివేశాలు, అలాగే ఉగ్రవాదానికి సంబంధించిన కొన్ని సీన్లు, డైలాగులను తొలగించాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. అయితే నిర్మాతలు మాత్రం సెన్సార్ బోర్డు సూచించిన మార్పులు చేయడానికి నిరాకరించారు. సన్నివేశాలను లేదా కంటెంట్‌ను మార్చడం వల్ల సినిమా అంతా ఎఫెక్టివ్ గా ఉండదని దర్శక నిర్మాతలు భావించారు. దీని తర్వాత, చిత్ర బృందం సెన్సార్ బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీల్ చేసింది. అయినప్పటికీ, 'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో విడుదల చేయడానికి అనుమతించలేదు. భారతదేశంలో విడుదల కానప్పటికీ 'అన్‌ఫ్రీడమ్' అంతర్జాతీయంగా పలు సినిమా ఈవెంట్లు, ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లోనూ ప్రదర్శితమైంది. పలు సున్నితమైన అంశాలను చూపించిన తీరుకు పలు ప్రశంసలు, అవార్డులు కూడా వచ్చాయి. సెన్సార్‌షిప్, భావ ప్రకటనా స్వేచ్ఛ, భారతీయ సినిమాలో సున్నితమైన అంశాల చిత్రీకరణపై చర్చలను రేకెత్తించిన చిత్రాలలో 'అన్‌ఫ్రీడమ్' సినిమాను ఒకటిగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులో ఉంది.

## వ్యాధుల నివారణకే దోమల నివారణ చర్యలు

### 10వ వార్డు కౌన్సిలర్ హనుమకొండ శ్రీధర్



**నర్సంపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** దోమల ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టినట్లు 10వ వార్డు కౌన్సిలర్ హనుమకొండ శ్రీధర్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో 10వార్డులోని పలు వీధుల్లో దోమల నివారణకు గాను మున్సిపల్ సిబ్బందితో ఫాగింగ్ చేయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ.. వార్డులో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో మురుగునీరు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పిచ్చిగడ్డి, చెత్తాచెదారం లేకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమలు వృద్ధి చెందకుండా, వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని ఆయన సూచించారు.

## బీజేపీలోకి యువ నాయకుల చేరికలు



**నర్సంపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట పట్టణంలో బీజేపీ బలం రోజురోజుకు పెరుగుతోంది. శుక్రవారం నర్సంపేట పట్టణంలో జూలూరి మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన జరిగిన చేరికల కార్యక్రమంలో నర్సంపేట పట్టణ 30వ వార్డుకు చెందిన కాంగ్రెస్ బిఆర్ ఎస్ పార్టీలకు చెందిన యువ నాయకులు గుంటి అరవింద్, ఎస్ కె అజీమ్ పాషా, కాగితాల అనిల్, మర్రిపల్లి రవి (చిన్న బబ్బులు), కాసుల గణేష్, వల్లభ్ నగర్ ప్రాంతానికి చెందిన రాకేష్ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి యువ నాయకులకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా. రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లిందని, ఆ రెండు పార్టీల పునాదులు కదులుతున్నాయని అన్నారు. వారి కార్యకర్తల అడుగులన్నీ ఇప్పుడు భారతీయ జనతా పార్టీ వైపే పడుతున్నాయని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ అవినీతి రహిత, అభివృద్ధి పాలనకు, జాతీయవాదానికి ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున బిజెపి లో చేరుతున్నారని, రాష్ట్రంలో బిఆర్ ఎస్ చేసిన 10 ఏళ్ల అరాచక, కుటుంబ, దోపిడీ పాలన, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత ఆరు గ్యారంటీల డ్రామాతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని మండిపడ్డారు. నర్సంపేటలో మనం చేస్తున్న నిరంతర ప్రజా పోరాటాలు, ప్రజా సేవా కార్యక్రమాలకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తోందని, రాబోయే రోజుల్లో నర్సంపేట గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, పదవులు ఇచ్చి కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు విగ్నేష్ , నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాగూర్ విజయ్ సింగ్, ముత్యాల శ్రీనివాస్, శామాల ప్రవీణ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు అన్వేష్, పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

### చైర్మన్ మోపిదేవి వెంకటేశ్వర్‌రావు, పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మత్స్య కార్మిక సంఘం అభివృద్ధికి సాయ శక్తుల కృషి చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. గత మూడు నెలల క్రితం చల్వాయి ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సంఘం లిమిటెడ్ చైర్మన్‌గా ఎంపికైన మోపిదేవి వెంకటేశ్వర్‌రావును సంఘం పాలకవర్గ సభ్యులను మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఘనంగా సన్మానించారు. గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులతో సమావేశమై సంఘం కార్యకలాపాలు, సభ్యుల సంక్షేమం, మత్స్యకారుల అభివృద్ధి తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి సంఘాలు కీలకంగా పనిచేయాలని, సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, మత్స్యకారులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పాలకవర్గ సభ్యులను కోరారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మోపిదేవి వెంకటేశ్వర్‌రావుకు మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు చింత క్రాంతి, యువజన నాయకులు గొంది కిరణ్, కాడబోయిన రవి, వాసం శ్రావణ్, ఉపాధ్యక్షులు ఈర్ల నరసింహస్వామి, కార్యదర్శి నిమ్మల భాస్కర్, డైరెక్టర్లు దారం రాజు, కుక్కల సమ్మయ్య, పుప్పాల కిరణ్‌కుమార్, బోయిని అయిలయ్య, రేగుల నాగరాజు, మోపిదేవి సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏఐటియూసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి




**మట్టెవాడ, సెప్టెంబర్ 04 (పీపుల్స్ డైరీ):** ఏఐటియూసి వరంగల్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం కందిక చెన్నకేశవులు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పనాస ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే ఏఐటియూసి రాష్ట్ర 4వ మహాసభలకు వరంగల్ జిల్లా నుంచి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలు ఎంతో ప్రత్యేకమైనవని ఆయన అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులు, కార్పొరేట్ యజమానుల ఆస్తులను పెంచేందుకు కుట్రలు చేస్తూ, కార్మికులు 100 సంవత్సరాలకు పైగా పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తూ, వారిని బానిస యుగంలోకి తీసుకెళ్లే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్మికులు అప్రమత్తమై, కరీంనగర్‌లో జరిగే ఏఐటియూసి రాష్ట్ర 4వ మహాసభలలో వరంగల్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఏఐటియూసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ ఈ మహాసభల్లో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కానున్నామని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంపెల్లి మునీశ్వర్, గుండె బద్రి, ఎండి.యాకోబ్, గోవర్ధన్, తాళ్లపల్లి జాన్ పాల్, ఉప్పుల రవి, బోట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాన్ని అందజేసిన మంత్రి సీతక్క



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి ఎల్బీనగర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు శుక్రవారం మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, గోవిందరావుపేటఎంపీడీవో వరుణ్ కుమార్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ దళిత నిరుద్యోగులను ఆదుకోవాలి

### శంకర్ మాదిగ



**చిట్యాల, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో అనేక పోరాటాలు చేసి రాష్ట్ర సాధనలో ఉద్యమ త్యాగాలు చేసిన దళిత నిరుద్యోగులను దళితులను ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెర్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు చేశారని అందులో మెజారిటీ సంఖ్యలో దళిత నిరుద్యోగులు తమ అకాడమీ చదువులను పక్కకు పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ఉద్యమాన్ని తమ ఆట పాట త్యాగాల స్ఫూర్తితో ఉగ్రరూతలూగించిన దళిత నిరుద్యోగులను ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో దళిత నిరుద్యోగులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 100% సబ్సిడీతో ఎటువంటి బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా దళితులకు 50 ఏండ్లకే చేయూత పింఛన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకుడు కొరివి కృష్ణస్వామి జయంతి వేడుకలు



**నర్సంపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకుడు, జాతి పితామహుడు కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలను ముదిరాజ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కొరివి కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కన్వీనర్ సానబోయిన రాజ్‌కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొన్న మొగిలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకృష్ణాష్టమి పర్వదినాన జన్మించిన మహనీయుడు కొరివి కృష్ణస్వామి అని ముదిరాజ్ సమాజం బలంగా విశ్వసిస్తుందని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజ శ్రేయస్సుకు, హక్కుల పోరాటానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కృష్ణస్వామి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పల్లె రమేష్, దుగ్గొండి మండల ఉపాధ్యక్షులు ఓరంగంటి తిరుపతి, దుగ్గొండి మండలం కోశాధికారి సారా రాములు, పల్లె శ్యామ్ ముదిరాజ్ దుగ్గొండి గ్రామ ఉపసర్పచ్ పొన్నం వంశీ ముదిరాజ్ రేకంపల్లి గ్రామ ఉపసర్పంచ్ తొగర్రాయి మాజీ ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్ ముదిరాజ్ తౌటువిజయ రవి ముదిరాజువార్డు మెంబరు, తదితరులు పాల్గొన్నారు

## రేపు మానుకోటలో సీరత్ ఎ నబీ సభ

**మహబూబాబాద్, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లాలో సీరత్ ఎ ముహమ్మద్ ముహ్సినే ఇన్సానియత్ మానవాళికి మహోన్నత మార్గదర్శకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా అనే అంశంపై ఆదివారం సీరత్ సభను పట్టణంలోని జామియా మస్జిద్ మహబూబియా, ఎంఆర్ఓ కార్యాలయం ఎదురుగా నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన బాధ్యత గల ఉలమా ప్రముఖ ఇస్లామిక్ పండితులు మతపెద్దలు హాజరై సీరత్నబీ , దైవబోధనలు, నైతిక విలువలు, సమాజ సంస్కరణ తదితర అంశాలపై ఉపన్యాసాలు, హితబోధనలు చేయనున్నారు. ప్రవక్త మహమ్మద్ ముస్తఫా పవిత్ర జీవితం యావత్ మానవాళికి ఆదర్శప్రాయమైన జీవన విధానమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఉలమా అందించే అమూల్యమైన సందేశాలు, హితబోధనలు విని ప్రయోజనం పొందాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు, యువత, పెద్దలు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. సీరత్-ఎ-నబీ బోధనలను మన జీవితాల్లో ఆచరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జమియత్ ఉలమా అధ్యక్షులు ముఫ్తీ ఆలంగీర్, హాఫిజ్ అబ్దుల్ హమీద్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ వాహెద్, యూసఫ్ మేస్త్రి, మహమ్మద్ సాదిక్, అబ్దుల్ సయీద్, ఫజల్ మహమ్మద్, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# పండగ పూట తీవ్ర విషాదం


## కరెంట్ షాక్‌తో తొమ్మిదో తరగతి విద్యార్థిని మృతి


**పండుగ ఉత్సాహాన్ని ముంచెత్తిన తీవ్ర విషాదం**

**షాక్‌కు గురైన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు**

**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు**

**గ్రామంలో విషాద ఛాయలు**





**నల్లబెల్లి, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** పండగ వేళ మండల కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కరెంట్ షాక్‌కు గురై 14 ఏళ్ల బాలిక మృత్యువాత పడటంతో గ్రామంలో శోకసంద్రం అలుముకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నల్లబెల్లికి చెందిన పిట్టల రమేష్ కూతురు పిట్టల సిరివెన్నెల (14) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కృష్ణాష్టమి పండగ సందర్భంగా శుక్రవారం ఉదయాన్నే స్నానం చేయడానికి వెళ్లిన సిరివెన్నెల, నీళ్ల మోటార్ వేసేందుకు స్విచ్ ఆన్ చేసింది. అయితే అప్పటికే స్విచ్ బోర్డు వైర్లను ఎలుకలు కొరికివేయడంతో బాలిక తీవ్ర స్థాయిలో విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటీ దస్రు, పైలట్ కిరణ్ బాలికను పరిశీలించగా ప్రాణ స్పందనలు లేకపోవడంతో వెంటనే సీపీఆర్ చేస్తూ ప్రాణాలు కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అనంతరం సీపీఆర్ చేస్తూనే అత్యవసరంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే బాలికను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. "ఈ రోజు స్కూల్ ఉండి ఉంటే నా కూతురు బతికేది" అంటూ తండ్రి రమేష్ చేసిన ఆర్తనాదాలు అక్కడివారిని కన్నీరు పెట్టించాయి. పండగ రోజున క్షణాల వ్యవధిలో కూతురు విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. విద్యుత్ పరికరాలు, వైర్ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

# వెయ్యి రోజుల పాలనపై గులాబీ గర్జన

## నల్లబెల్లిలో వంటావార్పు -- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన





**నల్లబెల్లి, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, వెయ్యి రోజులుగా ప్రజల ఆశలను వమ్ము చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తుతోందని మాజీ ఎమ్మెల్యే, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, దివ్యాంగులు, పింఛనుదారులు, ఆటో కార్మికులతో సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, ఆ పార్టీ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం నల్లబెల్లిలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి. స్థానిక నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో 'వంట-వార్పు' నిరసన కార్యక్రమం నిర్వహించి, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ సాగిస్తున్నది ప్రజా సంక్షేమ పాలన కాదని, అదో 'వెయ్యి రోజుల దుర్మార్గ పాలన' అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు, నాలుగు వందలకు పైగా హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు వాటి అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నర్సంపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యా ప్తంగా గులాబీ జెండా ఎగరడం ఖాయమని, ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్ని, సంక్షేమ పాలనను మళ్లీ కోరుకుం టున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డా..బానోతు సారంగపాణి, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలేపు రాజేశ్వర్ రావు, క్లస్టర్ భాద్యులు గందె శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, కొత్తపెల్లి కోటి లింగాచారి, మహిళా అధ్యక్షురాలు గోనె శ్రీదేవి సర్పంచ్ లు పులి రమేష్, మచ్చిక రవి, రవి చిన్న, మూర్తి, నాగేల్లి జ్యోతి ప్రకాష్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలు అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**చిట్యాల, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను నిరసిస్తూ శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడారు. అనంతరం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు లు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్ చిట్యాల టేకుమట్ల మొగలపల్లి మండలాల, భూపాలపల్లి పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై ఎంపీ వద్దిరాజు ఫైర్

### వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు : ఎంపీ

**ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పూర్తిగా కుంటుపడిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పదేపదే ఢిల్లీకి వెళ్లడానికే సమయం కేటాయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనా వైఫల్యాలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందులో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళా మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఆమె, ఆమె కుటుంబ సభ్యులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వంటావార్పు కార్యక్రమం ద్వారా ప్రజలను ఐక్యం చేసిన స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణను సాధించిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి, కాంగ్రెస్ చిత్తుగా ఓడిపోవడం, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, రంగనాథ్, జే.కే. శ్రీనివాస్, రోడ్లపాక సూర్ణపాక సత్యనారాయణ తదితరులతో పాటు వందలాది మంది పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




## కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న బీఆర్ఎస్







**మహబూబాబాద్, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మహిళలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై కూరగాయల మార్కెట్ ఎదురుగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసనను వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు గడుస్తున్న కూడా రాష్ట్ర ప్రజానీకానికి చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు. రేవంత్ రెడ్డి ఒక బ్లాక్‌మేలర్ అతనికి సంచులు నింపుకోవడం తప్ప పాలన మీద అవగాహన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు అవుతున్న ఆరు గ్యారంటీలు అమలు చేసింది లేదు. మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఇస్తామని చెప్పి కూడా ఇప్పటి వరకు అమలు చేసింది లేదని అన్నారు. కేసీఆర్ కిట్టు,కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ తో పాటు తులం బంగారం ఇస్తామని బూటకపు మాటలు చెప్పి మహిళలను మోసం చేసింది రేవంత్ రెడ్డి అన్నారు. వృద్ధులకు,ఒంటరి మహిళలకు నెలకు 4000 ఇస్తామని చెప్పి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు,అంతే కాకుండా వికలాంగులకు 6000 ఇస్తామని చెప్పారు వికలాంగుల సంక్షేమం కోసం ఎనడైనా రేవంత్ రెడ్డి ఆలోచించాడా అని అన్నారు. మహిళలకు స్కూటి లాప్టాప్ లాంటివి సమకూర్చి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పావు కదా రేవంత్ ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు, మహిళలకు చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు గద్దె రవి, వైస్ చైర్మన్లు ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గుండా రాజశేఖర్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, జిల్లా నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, ముత్యం వెంకన్న, మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు మహమ్మద్ షకీల్, రాజు నాయక్, కర్పూరం గోపి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కత్తుల ఎలేందర్, మండల ప్రెసిడెంట్ తేళ్ల శ్రీనివాస్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ నాయక్, మండల బీఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ పోరుబాట

## మండల కేంద్రంలో ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ మహిళలు, నాయకులు ప్లకార్డులతో నిరసన,రాస్తారోకో

**కరకగూడెం, సెప్టెంబర్ 04(పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని మాజీ ఎంపీపీ రేగా కాళిక డిమాండ్ చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్ ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచనలతో మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ మహిళలు,నాయకులు ప్లకార్డులతో నిరసన, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రేగా కాళిక మాట్లడుతూఅధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను గాలికి వదిలేసి కాలక్షేపం చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచులు:పాయం క్రిష్ణవేణి,కొమరం విజయ, పోలెబోయిన రాణి,రేగా శ్వేత,గొగ్గల మల్లేశ్వరి,చందా విజయలక్ష్మి,పోలెబోయిన సంధ్యరాణి,కోమరం కవిత, చందా వసంత,సోయం అంజని, సర్పంచు వట్టం సందీప్,ఉప సర్పంచులు మంచాల లామణ్య,బుడగం రాము యాకుబ్ ఖాన్,కొప్పు కాంతారావు,మాజీ మార్కెట్ కమిటి ఉపాధ్యాకులు కొమరం రాంబాబు, మాజీ సర్పంచులు ఊకే రామా నాథం, పాయం నర్సింహారావు,కొమరం విశ్వనాథం,కొమరం శ్రీను, చందా వసంతారావు,మాజీ ఉప సర్పంచులు అక్కిరెడ్డి మాధవి,అత్తె సత్యనారాయణ, పోగు వెంకటేశ్వర్లు, యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్,మండల నాయకులు ఎల్లు రామక్రిష్ణ,యగ్గడి శ్రీను గాందర్ల సతీష్,తాటి వెంగళరావు,తోలెం రామారావు, బత్తని సీతయ్య,అత్తె ముకుందా,కొమ్మ ప్రసాద్, పోలెబోయిన కార్తిక్,ప్రభాకర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు రూ.7.13 లక్షల సాయం

### చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం, సెప్టెంబరు 4 (పీపుల్స్ డైరీ) :** అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణపురం మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు రూ. 7,13,600 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ సాయం అవసరమైన అర్హులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్ రావు, గాంధీనగర్ సర్పంచ్ ఇంజంపల్లి శ్రీనివాస్, నాయకులు చోటే మియా జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండ

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా సహాయ పడుతుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి మూడు మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందిన పేద మత తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుంద న్నారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యానికి లక్షలు ఖర్చు చేసిన వారు ఆందోళన పడాల్సిన అవసరం లేకుండా ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఆర్థిక భరోసాను కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డబ్బేట అనిల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య జిల్లా మండల సీనియర్ నాయకులు గుమ్మడి శ్రీదేవి గడ్డం కొమరయ్య బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ కట్కూరి పద్మ నరేందర్ గంగాధరి రవీందర్ గుర్రపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి చేరువలో విద్యుత్ తీగలు



## పట్టించుకోని అధికారులు

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ అంగడి బజారులో వేసవికాలం నీళ్ల కోసం ఏర్పాటుచేసిన కాలుగ చెట్లు పెరిగి విద్యుత్ తీగలక అంటుకొని ప్రమాదగంటికలు మోగిస్తున్నప్ప టికీ కూడా సంబంధిత శాఖ అధికా రు లు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వార్డు ప్రజల ఆరోపిస్తున్నారు, అంగడి బజారు గ్రామపంచాయతీ బజారు కావడంతో అనునిత్యం వివిధ పనులపై గ్రామపంచాయతీకి వస్తూపోతూ ఉండడం జరుగు తుందని వారు తెలియజేశారు, అయినప్పటికీ విద్యుత్ తీగలు చెట్లకు తాగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుం దోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ తీగలకు చెట్లు తగలకుండా నిరోధించి ప్రాణాలను కాపాడవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు,

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి

## అధికారులు విచారణ పూర్తి చేసి, వెంటనే ఖమ్మం ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు జరపాలి



**ఖమ్మం, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** దశాబ్దాలకు పైగా గంపెడాశతో ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు, తెలంగాణ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టులకు ఎల్.ఐ.జి, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించింది. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరింది. అలాగే ఖమ్మం ప్రెస్ క్లబ్ పై జరగుతున్న విచారణను తక్షణమే పూర్తి చేసి, ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత జిల్లా అధికార్లకు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం ఖమ్మంలోని ఎన్.ఎస్.పి రామాలయం ఫంక్షన్ హాల్లో యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా డబ్ల్యూజేఐ సమావేశంలో ఈ మేరకు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ మెంబర్షిప్ ఫామ్స్ పూర్తి చేసిన సభ్యులకు డబ్ల్యూజేఐ నేషనల్ కమిటీ జారీ చేసిన 'డిజిటల్ మెంబర్షిప్ కార్డులు' అందజేయడంతో పాటు, సభ్యుల నుండి సభ్యత్వ అంగీకార పత్రాలను స్వీకరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 'డబ్ల్యూజేఐ' మాత్రమే సభ్యులకు అత్యంత పారదర్శకంగా జాతీయ డిజిటల్ మెంబర్షిప్ కార్డులను అందజేస్తుంది. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి ఎన్. ఎస్ రావు మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించక పోవడం విచారకరమ న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా, ఇంత వరకూ ఈ సమస్య కొలిక్కి రాలేదన్నారు. ఇక ఏ మాత్రం తాత్సారం చేయకుండా తక్షణమే జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే, డబ్ల్యూజేఐ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు అనేక పోరాటాలు సాగించడంతో పాటు పలు జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. జర్నలిస్టు ల రైల్వే పాసులు పునరుద్దరించాలని కేంద్ర రైల్వే మంత్రి ని కోరినట్లు చెప్పారు. అలాగే, స్టేట్ బస్‌పాసులపై అధనంగా విధించిన టోల్ టాక్స్, సెస్‌అను తొలగించాలని టీజీ ఆర్టీసీ ఎం.డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇకపై కూడా జర్నలిస్టుల సమస్యలపై డబ్ల్యూజేఐ రాజీలేని పోరాటాలు సాగిస్తుందని నారా సుబ్రమన్యేశ్వర్ రావు (ఎన్.ఎస్ రావు) స్పష్టం చేశారు. సమావేశంలో డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కో కన్వీనర్లు వై.శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ మరియు ప్రెస్ క్లబ్ ఇంచార్జి కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, గోగుల నారాయణరావు, మోడెపల్లి కిరణ్, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు బోడపట్ల సతీష్, పసుపులేటి ఉపేందర్, పొనకంటి ఉపేందర్ రావు కొత్తగా డబ్ల్యూజేఐలో చేరారు.



# రేవంత్ రెడ్డి కేబినెట్‌లోకి రాములమ్మ..?

## కొండా సురేఖ స్థానంలో విజయశాంతి.. ఢిల్లీకి పయనం!



**పీపుల్స్ డైరీ -- హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమె స్థానంలో మరో మహిళా నేతను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సినీ నటి విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. ఆమె మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో సీతక్క ఒక్కరే మహిళా మంత్రిగా ఉన్నారు. దీంతో సురేఖ స్థానంలో మరో మహిళా నేతకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరఫున పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ.. విజయశాంతికి అవకాశంఇవ్వాలనే ఆలోచన రాష్ట్ర నాయకత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది. పాలకుర్తి ఎమ్మెల్యే మమిడాల యశస్వినీ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. తెలంగాణ రాజకీయాల్లో ఫైర్‌బ్రాండ్ నేతగా విజయశాంతి గుర్తింపు పొందారు. గతంలో బీఆర్ఎస్‌లో ఎంపీగా పనిచేసిన ఆమెకు ఆ పార్టీ రాజకీయాలు, నేతల వ్యవహారశైలిపై మంచి అవగాహన ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే విషయంలో విజయశాంతి వంటి బలమైన వాయిస్ కేబినెట్‌లో ఉంటే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వగల నేతగా ఆమెను పరిగణిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవిపై చర్చల నేపథ్యంలో విజయశాంతి ఢిల్లీకి వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. హైకమాండ్ పెద్దలను కలిసి తన రాజకీయ భవిష్యత్తు, మంత్రి పదవిపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. పార్టీపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయకుండా.. అప్పుడప్పుడు రాజకీయ అంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ వస్తున్నారు. దీంతో ఆమెకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే పార్టీకి మరింత బలమైన స్వరం లభిస్తుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నింటికంటే ఆసక్తికరంగా.. విజయశాంతి కేబినెట్‌లో చేరితే హోంశాఖ కావాలని కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు కేబినెట్‌లోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను తీసుకునే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కేబినెట్‌లో రెండు ఖాళీలు ఉండగా.. తాజాగా కొండా సురేఖ బర్తరఫ్‌తో మొత్తం ఇద్దరు లేదా ముగ్గురు కొత్త ముఖాలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు సీనియర్ మంత్రుల శాఖలను మార్చే అవకాశాలపై కూడా కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విజయశాంతికి నిజంగానే మంత్రి పదవి దక్కుతుందా.. దక్కితే ఆమె కోరుకుంటున్న హోంశాఖనే కేటాయిస్తారా.. అనే అంశాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## రైతు కూలీల సమస్యలపై పాలకుల విధానాలను ఎండగట్టాలి: కే.గోవర్ధన్





**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మం నగరంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే.గోవర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు పాత బస్టాండ్‌లోని అయితా ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఏఐకేఎంఎస్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు దేశానికి వెన్నెముక అని చెబుతూనే పాలకులు రైతుల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. 2020 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాని మోదీ ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేశారని ఆరోపించారు. రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2025 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్ట బిల్లు, అటవీ సంరక్షణ చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తీసుకువస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. సమావేశానికి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్తి వెంకటేశ్వర్లు, తుపాకుల నాగేశ్వరరావు, గౌని నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి, నాయకులు ఎస్.కె. ఉమర్, పూనెం రంగన్న, పూనెం కోటయ్య, జె. సీతారామయ్య, ముక్తి సత్యం, కొక్కు సారంగపాణి, ఎం.డి. రాసుద్దీన్, డి. ప్రసాద్, ఆదిలక్ష్మి, ముసలి సతీష్, గడ్డం లాలయ్య, జి. రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

## జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్



**చెన్నూర్, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుత, సోదరభావ వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం చెన్నూర్ మార్వాడి ఫంక్షన్ హాల్‌లో పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద పరిమితులకు అనుగుణంగానే సౌండ్ సిస్టమ్స్, డీజేలను వినియోగించాలని, ట్రాఫిక్, పార్కింగ్ నియంత్రణలో పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో కేటాయించిన మార్గాలు, సమయాలను పాటిస్తూ, రెచ్చగొట్టే నినాదాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం అధికారులతో కలిసి నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్, కౌన్సిలర్లు, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, ఫైర్ అధికారులతో పాటు గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.



# కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరం, కానీ..

## టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**పీపుల్స్ డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కొండా సురేఖమంత్రి పదవి తొలగించడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తాజాగా స్పందించారు. ఈ నిర్ణయం చాలా బాధాకరమైన విషయమేనని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడితే ఎంతటి నేతలపై అయినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన మహేశ్‌కుమార్ గౌడ్.. కొండా సురేఖ ఇకపై తన మాటతీరును మార్చుకో వా లని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఉందని, ప్రతి నాయకుడికి తన అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ విషయంలో మాత్రం అధిష్ఠానం కఠినంగా వ్యవహరిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరికైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఉంటే వాటిని అంతర్గత వేదికలపై చర్చించుకోవచ్చని టీపీసీసీ చీఫ్ సూచించారు. పీసీసీ అధ్యక్షుడిని, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌ను, పార్టీ అధిష్ఠానాన్ని కలిసి తమ ఆవేదనను చెప్పుకోవచ్చని హితవు పలికారు. అయితే పార్టీకి ఇబ్బంది కలిగించేలా బహిరంగంగా ఇష్టారాజ్యంగా మాట్లాడితే కాంగ్రెస్ సహించదని స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను ఆమె తల్లి కొండా సురేఖ ఖండించాల్సిందని మహేశ్‌కుమార్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఖండించకపోవడాన్ని ఏఐసీసీ తీవ్రంగా పరిగణించిందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే అధిష్ఠానం చర్యలు తీసుకుందని వెల్లడించారు. పార్టీ నిర్ణయాలు, నాయకత్వ ంపై ఎవరైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తప్పవని టీపీసీసీ చీఫ్ తీవ్ర హెచ్చరికలు చేశారు. పార్టీ లైన్‌ను దాటే విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. మంత్రి పదవి కోల్పోయినప్ప టికీ కొండా సురేఖ కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని చెప్పారని మహేశ్‌కుమార్ గౌడ్ గుర్తు చేశారు. ఆమె పార్టీలో కొనసాగితే



భవిష్యత్తులో తప్పకుండా అవకాశం కల్పిస్తామని చెప్పారు. నిన్న ఆమె ఆవేశం, ఆవేదనతో మాట్లాడారని.. ఇకపై అలాంటి వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. రాజకీయం గా ఒత్తిడి తీసుకురావడానికి అలాంటి చర్యలు అవసరం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. కొండా సురేఖ బర్తరఫ్‌తో తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత రాజకీయాలు చర్చనీయాంశంగా మారాయి. ఆమె పార్టీతోనే కొనసాగుతారా లేక భవిష్యత్తులో ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకుంటారనే అంశంపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడం దుర్మార్గం



## బీసీ నాయకురాలు అంటే అంత చిన్నచూపా? :

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మంత్రి కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్య అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు, ఇల్లందు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు విమర్శించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకురాలిని ఇలా అవమానించడం సమంజసం కాదని ఆయన అన్నారు. 1985లో టీడీపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేసిన నాయకుల్లో చిన్నారెడ్డి ఒకరని పోశం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 1999లో కాంగ్రెస్ పార్టీ ఓటమి అనంతరం తెలంగాణలో పార్టీకి పునర్వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ లెజిస్లేటివ్ ఫోరం ఏర్పాటు చేసి నాయకత్వం వహించిన వ్యక్తి అని గుర్తుచేశారు.

# 50 ఏండ్లకే పింఛన్ ఇవ్వాలి : పుల్ల మల్లయ్య

**చిట్యాల, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలోని దళితులకు కనీస అవసరాలు తీర్చుకోవడానికి 50 ఏండ్లకే చేయూత పింఛన్లు అందించి వారికి ఆర్థిక తోడ్పాటును అందించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు దళితులు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వారికి చేయూతనందించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో దళితులు కనీస అవసరాలను తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని నాడు అంటరానితనం అస్పృశ్యతతో ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# భద్రకాళి దేవాలయంలో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**మట్టెవాడ, సెప్టెంబర్ 04 (పీపుల్స్ డైరీ) :** సకలజనుల శ్రేయస్సును కాంక్షించి లోక కళ్యాణార్ధము చరిత్ర ప్రసిద్ధి గాంచిన వరంగల్ మహా నగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానములో శాస్త్ర విధిననుసరించి ప్రతి సంవత్సరమువలనే ఈ సంవత్సరం 4వ తేదీ శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వ్రతము అత్యంత వైభవముగా ఆచరింపబడింది. ఈ సందర్భంగా విష్ణ పంచాన యాగము నిర్వహించారు. ఉదయమే భక్తులచే ఉపవాస దీక్షకు సంకల్పం చేయబడింది. ఉదయం నుండి శ్రీ కృష్ణ నామ స్మరణమును అవధరిస్తూ యాగాన్ని భక్తులు తిలకిస్తూ ఉంటారు. ఉదయం 4 గంటల నుండి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి నిత్యాహ్నికం యధావిధిగా జరపబడి విశేష కార్యక్రమం కృష్ణజన్మాష్టమి వ్రతాచరణకు అమ్మవారి అనుజ్ఞ తీసుకొని వ్రతారంభం జరిపారు. సాయంతన పూజ 6 గంటలకు పూర్తిచేసి అమ్మవారిని శ్రీకృష్ణుడిగా అలంకరించి విశేష పూజాదికములు నిర్వహించారు. అమ్మవారిని కృష్ణుడిగా అలంకరించడానికి దాదాపు గంట సమయం పట్టింది. అలంకరణ పూర్తికాగానే రాత్రి 8-30నినిషాలకు శ్రీకృష్ణ రూపంలో ఉన్న అమ్మవారికి విశేష పూజాదికములు జరిపి 21 రకాల భోగములను నివేదించారు. పూజానంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈరోజు శుక్రవారం కూడా కావడంతో ఉదయం నుండే భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతులు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత తదితరులు ఉన్నారు. పూజానంతరం ప్రముఖులకు మహదా శీర్వచం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు అందచేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రుద్రగూడెంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**నల్లబెల్లి, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** స్థానిక కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడ్డాయి. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఈ వేడుకలను ఘనంగా జరుపుకోవడంతో ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమం శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ విభాగానికి చెందిన చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలో అలరించారు. వారి సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. కమలాకర్ రావు మాట్లాడుతూ... భగవద్గీతలో శ్రీకృష్ణుడు అందించిన బోధనలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని, విద్యార్థులు క్రమశిక్షణ, సన్మార్గం, ధర్మబద్ధమైన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్లు పొనుగోటి రామారావు, గాదె రాజిరెడ్డి మాట్లాడుతూ... పిల్లల్లో సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించడానికి ఇలాంటి పండుగల నిర్వహణ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమం (ఉట్లోత్సవం) ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థులు పోటీపడి ఉట్టిని కొట్టి పండుగ వాతావరణాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ గాదె రణధీర్ రెడ్డి, బి. శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆశ్రమంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**మట్టెవాడ, సెప్టెంబర్ 04 (పీపుల్స్ డైరీ):** హన్మకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అతిథిగా హాజరైన అనురాగ్ సొసైటీ చైర్మన్, కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కె.అనితారెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్రమైన రోజును శ్రీకృష్ణాష్టమిగా జరుపుకుంటాం అని ఈ పండుగ పర్వదినం ధర్మం, భక్తి, సత్యం మార్గంలో నడవాలని మనకు గుర్తు చేస్తుందన్నారు. శ్రీకృష్ణుని అనుగ్రహంతో మన జీవితాల్లో శాంతి, ధైర్యం, సంతోషం ఆరోగ్యం. కలగాలని కోరుకుంటాం అని అందరికి శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కల్మషం ఎరుగని మానసిక దివ్యాంగులైన పిల్లలు కృష్ణుడు, గోపికల వేషధారులై అందరిని అలరించారు. ముందుగా పిల్లలతో అనితారెడ్డి కలిసి ఉట్టి కొట్టించి వేడుకలు ప్రారంభించా రు. అనంతరం పిల్లలు నృత్యాలు చేసి అలరించారు. పిల్లలకు మిఠాయిలు పంచి పిల్లలతో ప్రేమగా మమేకం అయి శ్రీకృష్ణాష్టమి పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వహకురాలు సుచరిత, ఆర్వికా రెడ్డి, వసుధ, హరిత, బార్గవి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..

**కేసముద్రం, సెప్టెంబర్ 4, (పీపుల్స్ డైరీ) :** ధర్మం, ప్రేమ, జ్ఞానానికి ప్రతీక శ్రీకృష్ణుడు అని యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. శుక్రవారం కేసముద్రం స్టేషన్‌లో యాదవ సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు, యాదవ కులస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఉట్లు కొట్టు కార్యక్రమంతో పాటు ప్రధాన కూడలిలో జారుడు స్తంభం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు అధర్మాన్ని ఎదుర్కొని ప్రజలను రక్షించాడని తెలిపారు. మనిషి తన కర్తవ్యాన్ని నిజాయితీగా చేయాలని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు ప్రజలకు బోధించాడని తెలిపారు. శ్రీకృష్ణుడు కేవలం ఆరాధ్య దైవం మాత్రమే కాదని ఆయన గొప్ప గురువు, స్నేహితుడు, మానవ జీవితానికి మార్గదర్శి అని అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు, సారగొల్ల సంగె రాజ్ కుమార్,మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,అల్లం శ్రీకాంత్, నర్సింగం వెంకటేశ్వర్లు,తోడేటి వెంకటేశ్వర్లు,అల్లం నిరంజన్,కోడి సాయి, తోడేటి నరేష్,ఏలుగు కార్తీక్ యాదవ్, సంగె కిరణ్, ఐరొండ్ల మధు, గణేష్, హరి, శివ, నర్సింగం విష్ణువర్ధన్, ప్రణయ్ కుమార్, రోహిత్, నాలి శివ, చిలుకూరి నందన్, కోడి సాయి,ఉపేందర్, ఎలుగు కార్తీక్ యాదవ్, ఐరొండ్ల మధు, గణేష్, హరి, శివ, నర్సింగం విష్ణువర్ధన్, ప్రణయ్ కుమార్, రోహిత్, నాలి శివ, చిలుకూరి నందన్‌పాల్గొన్నారు.



## అమెరికాలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### అలరించిన తెలంగాణ పిల్లల వేషధారణ



**నర్సంపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** విదేశాల్లో స్థిరపడినా భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను మరువకుండా తెలంగాణకు చెందిన కుటుంబం అమెరికా గడ్డపై కృష్ణ భక్తిని వెల్లివిరిసేలా చేసింది. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమెరికాలోని చికాగో సమీపం లోని బ్లూమింగ్‌టన్ నగరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన బెలిదే శ్రీకాంత్ - సింధుజ దంపతులు తమ పిల్లలు నిశ్రోద్, కృతికలను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో అత్యంత ముచ్చటగా అలంకరించారు. చిన్నారుల అలనాటి చిన్నికృష్ణుడి, గోపికల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఇంట్లో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సప్త సముద్రాలు దాటినా తమ మాతృభూమి సంస్కృతీ సాంప్రదాయాలను కొనసాగిస్తూ, పిల్లలకు ఆధ్యాత్మిక విలువలను నూరిపోస్తున్న శ్రీకాంత్ - సింధుజ దంపతుల కృషిని తెలంగాణకు చెందిన పలువురు ప్రవాస భారతీయులు, స్వగ్రామవాసులు అభినందించారు.

**ఏన్కూర్, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మండల వ్యాప్తంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని చిన్నారులు గోపికా, కృష్ణుల వేషధారణలతో విశేషంగా ఆకట్టుకున్నారు. తమ తమ చిన్నారులను శ్రీ కృష్ణుని వేషధారణలో అందంగా అలంకరించారు. బుడి బుడి నడుకలతో ఈ చిన్నారులు గోపికా-కృష్ణుల వేషధారణలతో అలరించారు. ప్రజలు ఆనందోత్సాహాలతో ఈ కృష్ణాష్టమి పర్వదినాన్ని జరుపుకున్నారు.

## అలరించిన గోపికా కృష్ణుల వేషధారణలు





## కరకగూడెంలో చిన్ని కృష్ణుడి సందడి..



**కరకగూడెం, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలం మోతె గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ వేడుకల్లో చిన్ని కృష్ణుడిగా ముస్తాబైన బాలుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. నెమలి పింఛం, నుదుట తిలకం, చేతిలో పిల్లనగ్రోవి, పట్టు పంచెతో బాలుడు సాక్షాత్తు బాలకృష్ణుడిలా కనువిందు చేశాడు. బాలుడి అలంకరణ, చిరునవ్వులు, హావభావాలు అక్కడికి వచ్చిన పలువురిని మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు బాలుడితో ఫోటోలు దిగుతూ సందడి చేశారు. బాలుడిని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. కృష్ణాష్టమి వేడుకలతో మోతె గ్రామంలో కృష్ణ నామస్మరణ మార్మోగింది. గ్రామమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

## గోపాలరావుపేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పినపాక, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** పినపాక మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్ట మి వేడుకలను శుక్రవారం ఘనం గా నిర్వహించారు. గ్రామస్థులు, ముఖ్యంగా యువతీ యువకులు, చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక రామాలయం, ముత్యాలమ్మ ఆలయాలతో పాటు గ్రామంలో ని వీధుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు పండుగ శోభ సంతరించుకుంది. గ్రామస్థులంతా ఒకచోట చేరి వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు.

## ఘనంగా కృష్ణాష్టమి



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర రామాలయం ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా శ్రీకృష్ణ అష్టమి వేడుకలు జరిగాయి, పురాణాల ప్రకారం పుట్టె డు కష్టాలతో చెరశాలలో జన్మించిన శ్రీ కృష్ణ పరమాత్ముడు తన చిలిపి చేష్టలతో వెన్న ముద్దల దొంగగా పెరిగి పెద్ద అయ్యే తరుణంలో పసి వయసులోనే తల్లి యశోదకు తన బుల్లి నోటిలో లోకాన్ని మొత్తం చూపించి దైవాంశ సంబుతుడయ్యాడని పురాణాలు చెబుతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య వైరం వచ్చాక మహా భారత యుద్ధ భూమిలో ధర్మం నెలకొని ఉన్న పంచ పాండవులవైపు అస్త్ర శస్త్రములు పట్టుకోకుండా తన తెలివితేటలతో కేవలం రథసారథిగా ఉంటూ పాండవులను గెలిపించి చరిత్ర సృష్టించి ప్రధాన భూమిక పోషించాడనేనేడు కలియుగానికి లోక పావనుడయ్యాడు, అంతటి గొప్ప మహానుభావుని ఆశీస్సులు మనపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి రోజుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకులను జరుపుకోవాలని నానుడి,

## టీఎల్ పేటలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**ఏన్కూర్, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి శ్రీ కృష్ణునికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఉయ్యాలలో పెట్టి ఊపారు. అనంతరం మేళ తాళాలతో యువకులు, మహిళలు నృత్యాలు నడుమ శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం గెలుస్తుందనే గొప్ప సందేశాన్ని శ్రీకృష్ణుని జీవితం మనకు చెబుతుంది శ్రావణ మాసంలోని శుక్లపక్షం అష్టమి రోజున శ్రీకృష్ణుని జన్మాష్టమి జరుపుకుంటారు సాయంత్రం వేళలో చిన్నారులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున ఆనందోత్సాహాలతో ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు.

## అర్పణపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కేసముద్రం, సెప్టెంబర్ 4 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. ఒక చిన్నారి చేతిలో మురళితో కృష్ణుడి అవతారంలో, మరో చిన్నారి రాధ వేషంలో కనువిందు చేశారు. వారి వేషధారణను చూసిన గ్రామస్తులు చిన్నారులను అభినందించారు. గ్రామంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కృష్ణాష్టమి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com